


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
23 మే 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

## పాక్‌కు.. రాహుల్, అఖిలేశ్ జై

### కూటమి గెలిస్తే రాముడు మళ్లీ గుడారాల్లోకే

### యూపీ ప్రచార సభల్లో ప్రధాని మోదీ ఫైర్



లఖ్‌నవూ: కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలు పాకిస్థాన్‌కు మద్దతు ఇస్తున్నాయని, ఆ దేశం వద్ద ఉన్న అణుబాంబును చూపించి భారత్‌ను భయపెడుతున్నాయని ప్రధాని మోదీ ఆరోపించారు. ఉత్తరప్రదేశ్‌లో ఆరో విడత ఎన్నికలు జరిగే పలు నియోజకవర్గాల్లో ప్రచార సభల్లో

(మిగతా 2వ పేజీలో)

## మళ్లీ అధిక ఉష్ణోగ్రతలు

- ఉక్కపోత కూడా తీవ్రం కానుందన్న వాతావరణ శాఖ
- పశ్చిమ మధ్యబంగాళాఖాతంలో అల్పపీడనం
- రేపు మధ్యాహ్నానికి వాయుగుండంగా మార్పు
- రాష్ట్రంపై దీని ప్రభావం లేనట్టే..



హైదరాబాద్: రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు మళ్లీ పెరగనున్నాయి. అకాల వర్షాల నేపథ్యంలో గత పది రోజులుగా గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 5 డిగ్రీలు తక్కువగా నమోదవుతూ

(మిగతా 2వ పేజీలో)

## అయోధ్యపై బుల్డోజర్ అబద్ధం

### 55 ఏళ్లు పాలించినా ఏ ఒక్కరి మంగళసూత్రం మేం లాక్కోలేదు

### ప్రధాని మోదీవి పచ్చి అబద్ధాలు.. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే



న్యూఢిల్లీ: ఇండియా కూటమి అధికారంలోకి వస్తే అయోధ్యలోని రామ మందిరంపైకి బుల్డోజర్‌ను పంపిస్తుందన్న ప్రధాని మోదీ వ్యాఖ్యలు పచ్చి అబద్ధాలని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే అన్నారు. ఈ దేశాన్ని కాంగ్రెస్ పార్టీ 55 ఏళ్లు పాలించిందని.. ఏనాడూ ఏ ఒక్కరి మంగళసూత్రాన్నీ లాగేసుకోలేదని ఖర్గే పీటీఐ ఇంటర్వ్యూలో అన్నారు. ఎవరి విశ్వాసాలకూ తాము అడ్డు చెప్పలేదన్నారు. ఇవన్నీ తెలిసి కూడా ప్రధాని మోదీ పచ్చి అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. "మా పార్టీ నేతలు ఎన్నడూ ఇంత బరితెగించి మాట్లాడలేదు" అని ఖర్గే అన్నారు. పేదలు ఏ మతంలో ఉన్నా వారికి సాయం చేయడం 'బుజ్జగింపు' కాబోదని చెప్పారు. బీజేపీ, మోదీలు ప్రజల మధ్య విభజన సృష్టించి ఓట్లు కొల్లగొట్టాలని చూస్తున్నాయని, ఓట్ల కోసమే వారు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. యూపీఏ హయాంలో తీసుకువచ్చిన పథకాలతో పేదలకు తమ పార్టీ మేలు చేసిందని, కానీ, దీనిపై కూడా బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందని దుయ్యబట్టారు. గతంలో తమ ప్రభుత్వం తీసుకువచ్చిన ఉపాధి హామీ పథకం సహా అనేక పథకాలను తప్పుబట్టిన బీజేపీ.. ఇప్పుడు వాటిని తన ఘనతగా ప్రచారం చేసుకుంటోందని విమర్శించారు. "మేం ఏం చేసినా.. దానిని బుజ్జగింపుగా బీజేపీ ప్రచారం చేస్తోంది. కానీ, నా ఉద్దేశంలో బీజేపీనే బుజ్జగింపు రాజకీయాలు చేస్తోంది" అని అన్నారు. తమిళనాడు మాదిరిగా 69% రిజర్వేషన్లు పెంచాలని భావిస్తున్నట్టు తెలిపారు. ఇవి పేదలకేనని. దీనిని కూడా బీజేపీ వ్యతిరేక కోణంలో ప్రచారం చేస్తోందన్నారు.

#### అందుకే కులగణన

కులగణనను ఖర్గే సమర్థించారు. గతంలో నిరాదరణకు గురైన కులాలకు ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశంతోనే కులగణన చేపట్టాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఎవరి హక్కులనూ కాలరాయబోమని స్పష్టం చేశారు. కానీ, బీజేపీ మాత్రం ప్రతి విషయాన్నీ వక్రీకరించే పనిలో ఉందన్నారు. భూసంస్కరణలు తెచ్చినప్పుడు, బ్యాంకులను జాతీయం చేసినప్పుడు కూడా యాగీ చేసిందని దుయ్యబట్టారు. బీజేపీ నేతలకు ఫ్యూడల్ మనస్తత్వం ఉందన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు తాము కట్టుబడి ఉంటామని, కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లలో చేసి

(మిగతా 2వ పేజీలో)



## రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కొనసాగాలి..

### సమస్యల పరిష్కారం, అభివృద్ధిపై అక్కడి కొత్త ప్రభుత్వంతో కలిసి ముందుకు..

- తిరుమలలో భక్తుల కోసం సత్రం, కల్యాణ మండపం నిర్మిస్తాం: రేవంత్
- శ్రీవారి సన్నిధిలో మనుమడికి పుట్టెంట్రుకలు.. కుటుంబ సమేతంగా దర్శనం
- ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడే కొత్త ప్రభుత్వం, ముఖ్యమంత్రితో కలిసి ముందుకు సాగుతాం
- తిరుమలలో భక్తుల కోసం సత్రం, కల్యాణ మండపం నిర్మిస్తాం: రేవంత్
- కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ సీఎం.. మనవడి పుట్టెంట్రుకల మొక్కు చెల్లింపు

## తొలకరికి ముందే రైతుభరోసా ఇవ్వాలి

### కొన్న వెంటనే సెంటర్ల నుంచి లిఫ్ట్ చేయాలి

- ఒక్క మంత్రి అయినా కల్లాల్లో కనబడుతున్నరా?
- బోనస్ ఇస్తామని మొండిచేయి చూపించారు
- జనుము, జీలుగ, పచ్చిరొట్ట విత్తనాలేవీ?
- పాస్‌బుక్‌లు లైన్‌లో పెట్టే దుస్థితి వచ్చింది



సిద్దిపేట: వానకాలం సీజన్ వ్యవసాయ పనులు ప్రారంభం కాకముందే, జూన్‌లోనే ఎకరానికి రూ.7,500 చొప్పున రైతుభరోసా నిధులు

(మిగతా 2వ పేజీలో)



## ప్రధాని కావాలని లేదు

- ఆప్ 22 చోట్ల పోటీ చేస్తున్న చిన్న పార్టీ
- 'మలివాల్'పై పారదర్శక దర్యాప్తు జరగాలి
- నా భార్య రాజకీయాల్లోకి రాబోదు
- పీటీఐ ఇంటర్వ్యూలో కేజ్రీవాల్

## సోనియాను ఏ ప్రాతిపదికన, ఎలా పిలుస్తారు?

- 1,500 మంది ఉద్యమకారులను పొట్టన పెట్టుకున్నందుకా ?
- సోనియాను దెయ్యం అన్న రేవంత్‌రెడ్డికి ఇప్పుడు ఆమె దేవత అయ్యారా ?
- 90 శాతం మంది రైతులు దొడ్డు రకం వడ్లు వేస్తుంటే సన్నాలకే బోనస్సా?
- కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి



హైదరాబాద్: జూన్ 2న జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవానికి ఏ ప్రాతిపదికన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీని ముఖ్యఅతిథిగా ప్రభుత్వం ఆహ్వానిస్తుందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్య క్షుడు జి.కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో జాప్యం చేసి.. 1,500 మంది ఉద్యమకారులను పొట్టన పెట్టుకున్నందుకు ఆమెను పిలుస్తారా అని నిలదీశారు. సోనియాను ఆవిర్భావ ఉత్సవానికి పిలవడాన్ని బీజేపీ వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. సోనియాగాంధీ తెలంగాణ ఇవ్వలేదని, అప్పటి కేంద్ర ప్రభుత్వం

(మిగతా 2వ పేజీలో)

# భారత్‌లోకి జర్మనీ బస్సులు.. ఎక్కడికైనా రూ.99 టికెట్!







జర్మనీ రవాణా సంస్థ ఫ్లిక్స్‌బస్ భారత్‌లోకి అడుగు పెడుతున్నట్లు ప్రకటించింది. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద అతిపెద్ద బస్ మార్కెట్ అయిన భారత్‌లో ప్రయాణికులకు తక్కువ ధరకే మెరుగైన ఇంటర్‌సిటీ ప్రయాణ అనుభవాన్ని అందించనున్నట్లు వెల్లడించింది. దేశంలో మొదటగా న్యూఢిల్లీ, హిమాచల్, జమ్ము కశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, యూపీ అంతటా ఉన్న ప్రధాన నగరాలు, మార్గాలను కలుపుతూ ఫ్లిక్స్‌బస్ సర్వీసులు నడపనుంది. ఈ బస్సులు ఫిబ్రవరి 6 నుంచి ప్రారంభం కానున్నాయి.

**టికెట్ రూ.99**

లాంచింగ్ ఆఫర్ కింద ప్రారంభ రూట్‌లలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా రూ. 99 లకే టికెట్‌లు అందించనున్నట్లు కంపెనీ ప్రకటించింది. నార్త్ ఇండియాలోని ఢిల్లీ నుంచి అయోధ్య, చండీఘర్, జైపూర్, మనాలి, హరిద్వార్, రిషికేశ్, అజ్మీర్, కత్రా, డెహ్రాడూన్, గోరఖ్‌పూర్, వారణాసి, జోధ్‌పూర్, ధర్మశాల, లక్నో, అమృత్‌సర్ వంటి అన్ని ప్రముఖ ప్రాంతాలకూ ఈ బస్సులు నడుస్తాయి. ఫ్లిక్స్‌బస్ సమగ్ర నెట్‌వర్క్‌లో 59 స్టాప్‌లు, మొత్తం 200 కనెక్షన్‌లు ఉంటాయి.

**అన్నీ ప్రీమియం బస్సులు**

జర్మనీకి చెందిన ఫ్లిక్స్‌బస్ సర్వీస్ ప్రత్యేకంగా %దీూ%6 ఇంజిన్‌లతో కూడిన ప్రీమియం బస్ మోడల్‌లను నిర్వహిస్తుంది, కఠినమైన ఉద్గార నిబంధనలకు కట్టుబడి పర్యావరణ సుస్థిరతను పెంపొందిస్తుంది. "ఫ్లిక్స్‌బస్‌ను ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద బస్ మార్కెట్‌లలో ఒకటైన భారత్‌కి విస్తరించడం సంతోషిస్తున్నాం. ఇది మాకు 43వ దేశం. అందరికీ సుస్థిరమైన, సురక్షితమైన, సరసమైన ప్రయాణ ఎంపికలు అందిస్తాం" అని ఫ్లిక్స్‌బస్ సీఈవో ఆండ్రీ స్వ్యామ్లీన్ అన్నారు.

# రూ.32 లక్షల సైకిల్ - ఎందుకింత రేటు?



ఒక సాధారణ సైకిల్ ధర ఎంత ఉంటుంది? మహా అయితే ఓ 20,000 రూపాయలు ఉండొచ్చు. కానీ ఇక్కడ కనిపించే సైకిల్ ధర మాత్రం ఏకంగా రూ. 32 లక్షలు. సైకిల్ ఏంటి? రూ. 32 లక్షలు ఏంటి? అని చాలామంది ఒక్కసారిగా షాకవొచ్చు! అయితే మరిన్ని వివరాల కోసం ఇక్కడ చూసెయ్యండి. ప్రపంచ మార్కెట్లో అత్యంత ఖరీదైన కార్లను తయారు చేసే 'బుగాటీ' కంపెనీ 'పీజీ ఎక్స్' తయారు చేసింది. ఇది చూడటానికి సాధారణ సైకిల్ మాదిరిగా అనిపించినప్పటికీ ఇది చాలా ప్రత్యేకమైంది. ఎందుకంటే ఇది బుగాటీ చిరోన్ కారు నుంచి ప్రేరణ పొంది ఖరీదైన మెటీరియల్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నిక్‌లను ఉపయోగించి తయారైంది. 2017 జెనీవా ఇంటర్నేషనల్ మోటార్ షోలో కనిపించిన ఈ పీజీ ఎక్స్ బుగాటీ కేవలం 667 యూనిట్లకు మాత్రమే పరిమితం. దీని ధర రూ. 39000 డాలర్లు (భారతీయ కరెన్సీ ప్రకారం రూ. 32 లక్షల కంటే ఎక్కువ). ఈ సైకిల్ తయారీలో అగ్రశ్రేణి స్పోర్ట్స్ ఆటోమొబైల్స్, నాసా, ఏరోనాటిక్ దిగ్గజాలలో ఉపయోగించే హై-ఎండ్ మెటీరియల్స్ ఉపయోగించారు. ఈ సైకిల్‌ను 95 శాతం అధిక శక్తి కలిగిన కార్బన్ ఫైబర్‌తో తయారు చేశారు, కాబట్టి ఇది ఐదు కిలోల కంటే తక్కువ బరువును కలిగి ఉంది. ప్రపంచంలో అత్యంత ఖరీదైన, తక్కువ బరువున్న సైకిల్ బహుశా ఇదే అయి ఉంటుందని పలువురు భావిస్తున్నారు. ఒక సీటు కలిగిన ఈ సైకిల్ సింగిల్ వీల్ బ్రేక్ మాత్రమే కలిగి ఉంటుంది. పీజీ బుగాటీ సైకిల్ కార్బన్ ఫ్రేమ్‌ను ఫార్ములా వన్ కార్లను తయారు చేసే అదే కార్మికులు తయారు చేశారు. ఈ కారణంగానే దీని ధర చాలా ఎక్కువ.

# ప్రముఖ బ్యాంకును అమ్మనున్న కేంద్రం..!


కేంద్రం కొన్ని ప్రభుత్వసంస్థల నుంచి చాలా కాలంగా పెట్టుబడులను ఉపసంహరిస్తోంది. వ్యూహాత్మక విక్రయాల్లో భాగంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంటోందని పలుమార్లు చెప్పింది. తాజాగా ప్రముఖ బ్యాంకులోని ప్రభుత్వ వాటాను విక్రయించేందుకు సన్నద్ధం జరుగుతోంది. ఈ ఆర్థిక సంవత్సరం 2024-25లో ఐడీబీఐ బ్యాంక్‌లోని తమ వాటాను ఉపసంహరించుకుంటా మని పెట్టుబడులు, ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ శాఖ (దీపం) కార్యదర్శి తుహిన్ కాంత పాండే అన్నారు. పీటీఐ టీవీకి తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో పాండే మాట్లాడారు. ఐడీబీఐ బ్యాంక్ ప్రైవేటీకరణ ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. ఈ క్రమంలోనే రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఐడీబీఐ వ్యూహాత్మక విక్రయం పూర్తవుతుందన్న ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నుంచి భద్రతాపరమైన అనుమతి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నుంచి వ్యవస్థీకృత ఆమోదం లభిస్తే.. బ్యాంక్‌ను కొనేందుకు ఆసక్తి ఉన్నవారిని బిడ్ల ద్వారా ఆహ్వానిస్తామని తెలిపారు. ప్రస్తుతం ఐడీబీఐ బ్యాంక్‌లో పరోక్షంగా, ప్రత్యక్షంగా కేంద్ర ప్రభుత్వానికి సుమారు 95 శాతం వాటా ఉంది. కేంద్ర ప్రభుత్వానికి 45 శాతం వాటా ఉండగా, ప్రభుత్వ రంగ బీమా సంస్థ అయిన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ)కు 49.24 శాతం వాటా ఉంది. ఈ రెండు వాటాల్లో కలిపి మొత్తంగా దాదాపు 61 శాతం అమ్మేయాలని కేంద్రం యోచిస్తోంది. ఇక 2022 అక్టోబర్‌లోనే బిడ్లను ఆహ్వానించగా, 2023 జనవరిలో కొంటామని కొందరు ఆసక్తికనబరిచినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాగా, వచ్చే నెలాఖర్లోగా ఖజానాకు రూ.17,500 కోట్ల నిధులు అవసరం కానున్నాయి. సవరించిన అంచనాల ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ (సీపీఎస్ఈ)ల్లో పెట్టుబడుల ఉపసంహరణ, ఆస్తుల నగదీకరణతో రూ.30,000 కోట్లను ఖజానాకు తరలించాల్సి ఉంది. ఇదిలా ఉండగా, ఐడీబీఐ బ్యాంకులో వాటా కొనుగోలు




చేయాలనుకునే బిడ్డర్లకు కనీసం రూ.22,500 కోట్ల కనీస నికర సంపద, గత ఐదేళ్లలో కనీసం మూడేళ్లలో నికర లాభాలు ఉండాలనే నియమాలు ఉన్నాయి. ఒకవేళ బిడ్డర్లు కన్సార్టియంగా ఏర్పడితే.. గరిష్ఠంగా నలుగురు మాత్రమే ఉండాలని 'దీపం' షరతు విధించింది. డీల్ కుదిరితే బిడ్డర్లు కనీసం 40 శాతం వాటాలను ఐదేళ్ల వరకు తమ వద్దే అట్టిపెట్టుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేసింది.

# ఎలక్ట్రిక్.. ఇక ఫుల్‌ఛార్జ్!

## తయారీ, చార్జింగ్ ఇన్‌ఫ్రాపై కసరత్తు



న్యూఢిల్లీ: చార్జింగ్, తయారీ మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ఎలక్ట్రిక్ వాహనాల వ్యవస్థను బలోపేతం చేయడంపై ప్రభుత్వం దృష్టి పెట్టనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ప్రజా రవాణా వ్యవస్థలో ఎలక్ట్రిక్ బస్సుల వినియోగాన్ని మరింతగా ప్రోత్సహించనున్నట్లు వివరించారు. రవాణా కోసం ఉపయోగించే సీఎన్‌జీలోనూ, పైపుల ద్వారా సరఫరా చేసే సహజ వాయువులోను కంప్రెస్డ్ బయోగ్యాస్‌ను కలపడం తప్పనిసరని ఆమె పేర్కొన్నారు. మరోవైపు మధ్యంతర బడ్జెట్‌లో చర్యలను స్వాగతించిన క్వాంటమ్ ఎనర్జీ ఎండీ సి. చక్రవర్తి .. కొన్ని ఆకాంక్షలు మాత్రం నెరవేరలేదని పేర్కొన్నారు. 2024 మార్చితో ముగిసిపోనున్న ఫేమ్ 2 సబ్సిడీ ప్రోగ్రామ్‌ను పొడిగిస్తారని ఆశలు నెలకొన్నప్పటికీ ఆ దిశగా ప్రతిపాదనలు లేవని ఆయన తెలిపారు. గడువు పొడిగించి ఉంటే ఎలక్ట్రిక్ వాహనాల పరిశ్రమకు గట్టి మద్దతు లభించి ఉండేదన్నారు. అలాగే లిథియం అయాన్ బ్యాటరీ ప్యాక్‌లు, సెల్స్‌పై జీఎస్‌టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించి ఉంటే ఈవీల ధరలు మరింత అందుబాటు స్థాయిలోకి వచ్చేందుకు ఆస్కారం లభించేందని చక్రవర్తి తెలిపారు. సోలార్ రూఫ్‌టాప్ స్కీములు.. స్వచ్ఛ విద్యుత్ లక్ష్యాల సాధనకు తోడ్పడగలవని సీఫండ్ సహ వ్యవస్థాపకుడు మయూరేష్ రౌత్ తెలిపారు. మరోవైపు, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన ఫేమ్ స్కీముకు కేటాయింపులను బడ్జెట్‌లో కేంద్రం రూ. 2,671 కోట్లుగా ప్రతిపాదించారు. 2023%--%24 ఆర్థిక సంవత్సరానికి గాను సవరించిన అంచనాల (రూ. 4,807 కోట్లు) కన్నా ఇది 44 శాతం తక్కువ. ప్రస్తుతమున్న ఫేమ్ 2 ప్లాన్‌ను మరోసారి పొడిగిస్తారా లేదా అనే దానిపై స్పష్టత లేని పరిస్థితుల్లో ఇది ప్రాధాన్యం సంతరించుకుంది.

**ఆటోమొబైల్‌కు పీఎల్ఐ బూస్ట్ ..**

వాహన పరిశ్రమకు ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం (పీఎల్ఐ) స్కీము కింద బడ్జెట్‌లో కేటాయింపులను కేంద్రం ఏకంగా 7 రెట్లు పెంచి రూ. 3,500 కోట్లుగా ప్రతిపాదించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సవరించిన అంచనా ప్రకారం ఇది రూ. 484 కోట్లు. కాగా, అడ్వాన్స్‌డ్ కెమిస్ట్రీ సెల్, బ్యాటరీ స్టోరేజీకి కేటాయింపులను రూ. 12 కోట్ల నుంచి రూ. 250 కోట్లకు పెంచారు.


**ఈవీల షేర్లు అప్ ..**

బడ్జెట్‌లో సానుకూల ప్రతిపాదనల నేపథ్యంలో ఎలక్ట్రిక్ వాహనాల సంస్థల షేర్లు పెరిగాయి. బీఎస్ఈలో జేబీఎం ఆటో 2.48 శాతం పెరిగి రూ. 1,963 వద్ద, గ్రీవ్స్ కాటన్ సుమారు 1 శాతం పెరిగి రూ. 165 వద్ద ముగిశాయి. ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ మాత్రం లాభాల స్వీకరణతో 0.69 శాతం క్షీణించి రూ. 1,729 వద్ద ముగిసింది. అయితే, ఒక దశలో 6 శాతం ఎగిసి 52 వారాల గరిష్టమైన రూ. 1,849 స్థాయిని తాకింది.

# కేంద్రానికి రూ.2.11లక్షల కోట్ల డివిడెంట్ ప్రకటించిన ఆర్‌బీఐ

కేంద్రంలో కొత్త ఏర్పడబోయే సర్కారు భారతీయ రిజర్వ్ బ్యాంక్ గుడ్‌న్యూస్ చెప్పింది. తొలిసారిగా కేంద్రానికి డివిడెంట్ కింద రూ.2.11 లక్షల కోట్లు ఇవ్వాలని సెంట్రల్ బ్యాంక్ నిర్ణయించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బుధవారం సమావేశమైంది. ఈ భేటీలో కేంద్రానికి 2024 ఆర్థిక సంవత్సరానికి రూ.2.11లక్షల డివిడెంట్ ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 141శాతం ఎక్కువ కావడం విశేషం. 2023 ఆర్థిక సంవత్సరంలో సెంట్రల్ బ్యాంక రూ.87,416 కోట్లు కేంద్రానికి బదిలీ చేసింది. ఈ ఏడాది రూ.75వేలకోట్ల నుంచి రూ.1.20లక్షల కోట్లు డివిడెంట్ విడుదలవుతుందని ఆర్థికవేత్తలు అంచనా వేశారు. వారి అంచనాలకు అందని రీతిలో ఆర్‌బీఐ డివిడెంట్‌ను ప్రకటించింది. గవర్నర్ శక్తికాంత దాస్ నేతృత్వంలో సెంట్రల్ బ్యాంక్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు బుధవారం ముంబయిలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దేశీయ ఆర్థిక దృక్పథంతో సహా దేశీయ ఆర్థిక దృక్పథంపై చర్చించారు. ఈ సందర్భంగా రూ.2,10,874 కోట్ల మిగులును ప్రభుత్వానికి బదిలీ చేయాలని బోర్డు నిర్ణయించింది. 2023-24 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వానికి అత్యధికంగా రూ. 2.11 లక్షల కోట్ల డివిడెండ్ చెల్లించేందుకు ఆర్‌బీఐ ఆమోదించింది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి డివిడెండ్‌ని ఆర్‌బీఐ కేంద్రానికి రూ.87,416 కోట్లు ఇచ్చింది. అంతకుముందు 2018-19లో అత్యధికంగా రూ.1.76 లక్షల కోట్లను ఆర్‌బీఐ కేంద్రానికి డివిడెండ్‌గా ఇచ్చింది. సమావేశంలో రిజర్వ్ బ్యాంక్ పనితీరుపై చర్చించింది. 2023-24 సంవత్సరానికి రిజర్వ్ బ్యాంక్ వార్షిక నివేదిక, ఆర్థిక నివేదికలను ఆమోదించింది.

# ఐటీ రంగంలోకి బాబా రామ్‌దేవ్!



న్యూఢిల్లీ : యోగా గురువు బాబా రామ్‌దేవ్..తాజాగా ఐటీ రంగంలోకి అడుగుపెట్టేం దుకు సిద్ధమయ్యాడని తెలుస్తున్నది. అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్న టెక్నాలజీ సేవల సంస్థ రోల్టా ఇండియాను కొనుగోలు చేయడానికి పతంజలి ఆయుర్వేద ఆసక్తి చూపుతున్నట్లు ఎకనమిక్స్ టైం ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. పుణెకు చెందిన ఆష్దాన్ ప్రాపర్టీస్ అత్యధిక బిడ్డింగ్ ప్రకటించిన తర్వాత పతంజలి ఆయుర్వేద సంస్థ రూ.830 కోట్ల నగదు ఆఫర్ చేసింది. ఈ బిడ్డింగ్‌నకు సంబంధించి ఆఫర్‌ను చేర్చాలని పతంజలి ఆయుర్వేద..నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్(ఎన్‌సీఎల్‌టీ)ని ఆశ్రయించింది కూడా. ఈ బిడ్డింగ్ ప్రాసెస్‌పై ప్యానెల్ బోర్డు నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నది. కమల్ సింగ్ ఆధ్వర్యంలో నడుస్తున్న రోల్టా సాఫ్ట్‌వేర్ సర్వీసులను అందిస్తున్నది. గతేడాది జనవరిలోనే సంస్థ దివాలా ప్రకటించిన విషయం తెలిసిందే. యూనియన్ బ్యాంక్‌కు రూ.7,100 కోట్లు, సిటీగ్రూపు ఆధ్వర్యంలో నడుస్తున్న విదేశీ బాండ్ హెూల్డర్లకు రూ.6,699 కోట్లు బకాయిపడింది. 2016లోనే విదేశీ కరెన్సీ రూపంలో తీసుకున్న రుణాల చెల్లింపుల్లో విఫలమైంది. సంస్థ మూడు సార్లు దివాలా పిటిషన్ దాఖలు చేసింది.

# అశోక్ లేలాండ్.. దేశీయ తొలి ఎలక్ట్రిక్ ట్రక్కు



అశోక్ లేలాండ్..దేశీయ మార్కెట్లోకి తమ తొలి ఎలక్ట్రిక్ ట్రక్కును విడుదల చేసింది. భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2024లో ఈ వాహనాన్ని మార్కెట్లోకి అందుబాటులోకి తీసుకొచ్చారు కంపెనీ ఎండీ, సీఈవో శేను అగర్వాల్.




# వీఈ నుంచి చిన్న కమర్షియల్ వాహనం

వీఈ కమర్షియల్ వాహన సంస్థ తాజాగా చిన్న స్థాయి కమర్షియల్ వాహన సెగ్మెంట్‌లోకి అడుగుపెట్టింది. తన తొలి వాహనాన్ని ఢిల్లీలో జరుగుతున్న భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2024లో ప్రదర్శించింది. 2 టన్నుల నుంచి 3.5 టన్నుల సామర్థ్యంతో కూడిన ఈ వాహనాలను త్వరలో మార్కెట్లోకి అందుబాటులోకి తీసుకురాబోతున్నది. వచ్చే ఏడాది తొలి త్రైమాసికం లో విడుదల చేసేందుకు అవకాశాలున్నాయి.

# జెఫ్ బెజోస్ కీలక నిర్ణయం.. అమ్మకానికి అమెజాన్ షేర్లు!



అమెజాన్ అధినేత జెఫ్ బెజోస్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రానున్న 12 నెలల కాలంలో ఏకంగా 50 మిలియన్ల అమెజాన్. కామ్ షేర్లను అమ్మేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. తద్వారా బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం.. ప్రపంచంలోనే అత్యంత ధనవంతుల జాబితాలో 3వ స్థానంలో ఉన్న ఆయన ప్రథమ స్థానాన్ని దక్కించుకునే అవకాశం ఉందని ఆర్థిక నిపుణుల అంచనా. మహమ్మారి ప్రారంభంతో అమెజాన్‌లో అమ్మకాలు జోరందుకున్నాయి. ఆ సంస్థ షేర్లు సైతం భారీగా లాభపడ్డాయి. దీంతో దాదాపు 8 శాతం లాభపడి షేర్ ధర 172 డాలర్లకి చేరింది. ఈ క్రమంలో జెఫ్‌బెజోస్ అమెజాన్ షేర్లు అమ్మాలని నిర్ణయించుకున్నట్లు పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. బెజోస్ నిర్ణయం అనంతరం బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం బెజోస్ సంపద శుక్రవారం 12.1 బిలియన్ డాలర్లు లాభపడింది. బిలియనీర్ల జాబితాలో తొలి స్థానంలో ఉన్న ఎలాన్ మస్క్ అధిగమించాలంటే బెజోస్‌కు 8.1 బిలియన్ డాలర్లకు కావాల్సి ఉంది. కాగా, బెజోస్ 2021 నుండి బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ నెంబర్ వన్ స్థానం కోసం పోటీపడుతూ వస్తున్నారు. కానీ అదెప్పుడ సాధ్యపడలేదు.

## పెండింగ్ రూ.7,500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలి

### బిసి సంక్షేమ సంఘం నేత లింగంగౌడ్



మిర్యాలగూడ, మే 22:-( వార్త మిర్రర్) పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ బకాయిలు రూ. 7,500 కోట్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలని సచివాలయంలోని ఆర్థిక శాఖ పేషీలో వినతిపత్రం సమర్పించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు లక్ష మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు కోసం ఎదురు చూస్తున్నారని, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పెండింగులో ఉన్న బకాయిలు విడుదల చేయాలన్నారు. అటు ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు మాత్రం పూర్తి ఫీజు చెల్లిస్తేనే విద్యార్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్ ఇస్తామని చెప్పడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని బకాయిలు విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు రవి, కిరణ్ పాల్గొన్నారు

## విద్యార్థులు సర్టిఫికెట్లు కోసం ముందుగానే దరఖాస్తు చేసుకోవాలి

### ::: తహసిల్దార్ హరిబాబు



మిర్యాలగూడ, మే 22:-( వార్త మిర్రర్) ప్రజలు, విద్యార్థులు, యువకులు వారికి కావలసిన సర్టిఫికెట్ల కోసం ఒకే సారి కాకుండా ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని స్థానిక తహసీల్దార్ ఎన్.హరిబాబు కోరారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం పట్టణంలో కళాశాలలు, పాఠశాలల త్వరలో ప్రారంభమవుతాయని అందరూ ఒకేసారి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని, దాంతో పని ఒత్తిడి వల్ల ఆలస్యమయ్యే అవకాశముందన్నారు. ఉన్నత చదువులు, ఉద్యోగాలు, ప్రభుత్వ పథకాల కోసం సర్టిఫికెట్లు అవసముంటాయని వారు ముందుగా దరఖాస్తు చేసుకోవాలని, సకాలములో ఇచ్చే అవకాశం ఉంటూందన్నారు. అందరు సహకరించాలని కోరారు.



## ఆత్మీయ సమ్మేళనం ఓ మధురానుభూతి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 22 : రాయికల్ మండలంలోని వీరాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో1984-86 విద్యా సంవత్సరంలో 4వ తరగతి విద్యన భ్యసించిన పూర్వ విద్యార్థులు బుధవారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఒకరినొకరు అలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేచుకున్నారు.బాల్యంలో విద్యాబుద్ధులు నేర్పిన తొలి గురువు ప్రభుత్వ ఉపాధ్యాయులు నందెల్లి మదన్మోహన్ రావు దంపతులను పూజించి శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపకను అందజేసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. పూర్వ విద్యార్థులు ఒకే చోట చేరడంతో పాఠశాల ఆవరణమంతా సందడి నెలకొంది.ఇకనుంచి అందరం కలిసి మెలిసి ఉండాలంటూ ఒకరినొకరు ఫోన్ నెంబర్లు మార్చుకోవడంతోపాటు వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేసుకుని ఈ మధుర జ్ఞాపకాలను తమ తమ సెల్ ఫోన్లలో బంధించు కున్నారు. అనంతరం అందరు కలిసి సహపంక్తి భోజనం చేసి తదుపరి ఆటపాటలతో ఉల్లాసంగా ఉత్సవంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దుంపల స్వామిరెడ్డి, సోమ నర్సారెడ్డి, సుంకెసాని శోభరాణి,నీలి మహేందర్,నీలి నారాయణ, సర్దార్,సోమ నరేందర్, కనికరపు స్వామి,మోతె రాజం,శ్రీరాముల రవీందర్,చెదలు శంకర్,నీలి మహిపాల్,షేక్ ఇబ్రహీం,ఎర్రోళ్ల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లిలో రూ.36 లక్షల నకిలీ పత్తి విత్తనాలు సీజ్



శంకర్‌పల్లి: మే 22: (వార్త మిర్రర్): నాసీరకం పత్తివిత్తనాలను తరలిస్తున్న నలుగురిని రాజేంద్రనగర్ జోన్ ఎస్ఓటి పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక రాయచూర్ నుంచి ఓ ముఠా తెలంగాణలో నిషేధంలో ఉన్న పత్తి విత్తనాలను తీసుకువస్తున్నట్లు రాజేంద్రనగర్ జోన్ ఎస్ఓటి పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందడంతో.. శంకర్‌పల్లి పోలీసులతో మాటు వేసి విత్తనాలతో వస్తున్న మహేంద్ర బొలెరో క్యారేజ్ వాహనాన్ని (%ూ 02 ఖజ% 7732) పట్టుకున్నారు. వారి నుంచి రూ.36 లక్షల విలువ గల 1200 కేజీల (1.2 టన్నుల) విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న విత్తన బస్తాలను వ్యవసాయ అధికారులకు పోలీసులు అప్పగించారు. ఎక్కడైనా ఇలాంటి విత్తనాలు నిల్వ ఉన్నట్లుగానీ, విక్రయాలు జరుగుతున్నట్లు గానీ తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని పోలీసులు కోరారు. విత్తనాల దుకాణ యజమానులు ప్రభుత్వం సూచించిన, వ్యవసాయ అధికారులు సర్టిఫై చేసిన విత్తనాలను మాత్రమే విక్రయించాలని, నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డీసీపీ ఎస్ఓటీ డి శ్రీనివాస్ (సైబరాబాద్), ఏ డీసీపీ శోభన్ కుమార్, ఏ డీసీపీ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఓటీ మేడ్చల్ సిఐ ఆర్.శ్యాంసుందర్ రెడ్డి, ఎస్ఓటీ రాజేంద్రనగర్ సీఐ పీ.రమణారెడ్డి, పేట్ బషీరాబాద్ ఏసీపీ నర్సింహి, జీనోమ్ వ్యాలీ సీఐ, శంకర్‌పల్లి సీఐ హబీబుల్లా ఖాన్, ఎంపీవో శామీర్ పెట్, శంకర్‌పల్లి ఎంపీవో పాల్గొన్నారు.



## బీసీల ఐక్యత కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 22 : రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో బుధవారం రోజున బీసీల ఐక్యత కమిటీ నిర్వహించి ఏకగ్రీవంగా కార్యవర్గాన్ని ఎన్ను కున్నారు.. అధ్యక్షులుగా రొట్టె శ్రీధర్ ఉపాధ్యక్షులుగా భూషణ వేణి శ్రీనివాస్, సింగనీ నవీన్, ప్రధాన కార్యదర్శిగా కనపర్తి శ్రీనివాస్, కోశాధికారిగా బయ్యని అంజయ్య, సంయుక్త కార్యదర్శి కొక్కెర చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ అనుపురం చిన్న లింబాద్రిగౌడ్,లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీధర్ మాట్లాడుతూ గ్రామంలో మనమందరం ఐక్యంగా ఉండి, కలిసికట్టుగా ముందుకు పోదామని, ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు కార్యవర్గ సభ్యులు అన్ని కులాల బిసి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

### ఎమ్మెల్యే బత్తుల, ఎస్ఎఫ్సి చైర్మన్ ముత్తినేని



మిర్యాలగూడ, మే 22:-( వార్త మిర్రర్) కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ తో కలసి ప్రముఖ విద్యావేత్త , స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, వికలాంగుల కాంగ్రెస్ సెల్ చైర్మన్ ముత్తీనేని వీరయ్య కోరారు. బుధవారం స్థానిక గ్రంథాలయంలో పోటీ పరీక్షల అభ్యర్థులతో వారు మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్ లు పట్ట భద్రుల ద్రోహులన్నారు పట్టభద్రుల ఆత్మబంధువు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్ననీ అత్యదిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో దాదాపు గత 20 ఏండ్లలో 28 వేల మందికి పైగా పట్టభద్రులకీ కాంపిటిటేటివ్ విద్యను అందించానని, వారందరూ తీన్మార్ మల్లన్నకి మద్దతు తెలపాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందన్నారు దేశంలో కోట్ల మందికి ఉద్యోగ కల్పన చేసింది కాంగ్రెస్ అని అన్నారు ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు ఇస్థామని మోసం చేసింది, బీజేపీనీ చిత్తు చిత్తు గా ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. బిఆర్ఎస్ 10 ఏండ్లలో ఉద్యోగాలను మార్కెట్ లో కూరగాయలలా మాదిరి అమ్మిందన్నారు . బిఆర్ఎస్ కి పట్టభద్రుల ఓటు అడిగే నైతిక హక్కు లేదని చెప్పారు. కావున మొదటి ప్రాధాన్యత ఓటు కాంగ్రెసు పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపిద్దామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బ్రదర్స్ పాల్గొన్నారు.



## పట్టభద్రుల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డి నీ గెలిపించాలి

మిర్యాలగూడ, మే 22:-( వార్త మిర్రర్) నల్లగొండ, వరంగల్, ఖమ్మం శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గం బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి గెలుపు కోసం బిజెపి నాయకులు బుధవారం బ్యాంకులు, భీమా కార్యాలయాలు, కళాశాలలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ప్రజా, యువజన, విద్యార్థి సమస్యలపై అవగాహన ఉన్న ప్రశ్నించే గొంతుక ప్రిమెందర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు లచ్చిరెడ్డి, బంటు సైదులు, రేపాల పురుషోత్తంరెడ్డి, టీ.హనుమంతరెడ్డీ, కే. అశోక్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సజ్జల నాగిరెడ్డి పాల్గొన్నారు.





## ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడుగా గాండ్ల సంజీవ్

### ప్రధాన కార్యదర్శి, కోశాధికారి లుగా కడారి శ్రీధర్, బూర్ల రాజ్ కుమార్

మందమర్రి మే 22: వార్త మిర్రర్ ప్రతినిధి : పట్టణ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా గాండ్ల సంజీవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రెస్ క్లబ్ ఎన్నికలను బుధవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. అధ్యక్ష పదవికి గాండ్ల సంజీవ్ ఒక్కరే నామినేషన్ దాఖలు చేయగా, పోటీలో ఎవరూ లేకపోవడంతో సంజీవ్ ను నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్ని కైనట్లు చీఫ్ ఎన్నికల అధికారి టి రవిరాజ్, ఎన్నికల అధికారులు రేణిగుంట శ్రీనివాస్, ఎండి నజీర్ లు ప్రకటించి, ధృవీకరణ పత్రాన్ని అందించారు. కోశాధికారిగా బూర్ల రాజ్ కుమార్ ఒక్కరే నామినేషన్ దాఖలు చేయగా, రాజ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా ప్రధాన కార్యదర్శి పదవికి కడారి శ్రీధర్, తేల్ల విజయ్ కుమార్ లు ఇరువురు పోటీ పడగా, రహస్య బ్యాలెట్ ప్రక్రియలో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కడారి శ్రీధర్ కు 14 ఓట్లు రాగా తెల్ల విజయ్ కుమార్ కు 12 ఓట్లు రావడంతో రెండు ఓట్ల మెజారిటీతో కడారి శ్రీధర్ గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. అనంతరం సభ్యులను, ఎన్నికల అధికారులను ఘనంగా శాలువాతో సన్మానించారు. ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## బీసీ కుల గణన చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలి

### బీసీ కుల సంఘాలు వ్యక్తిగత స్వార్థం కోసం కాకుండా జాతి మనుగడ కోసం కృషి చేయాలి

### సగర యువజన సంఘం సీనియర్ నాయకులు: సందుపట్ల రాము సాగర్




యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ సగర యువజన సంఘం సీనియర్ నాయకులు, హైకోర్టు అడ్వకేట్ బీసీల పక్షపాతి అయిన సంందుపట్ల రాము సాగర్ స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతామని గతంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే కాంగ్రెస్కు ఓటమి తప్పదని హెచ్చరించారు. ఒకవేళ మాటతప్పి ఎన్నికలు నిర్వహించాలని మరోమారు బీసీలను మోసం చేయాలని చూస్తే అన్ని బీసీ కుల సంఘాలతో కలిసి మూకుమ్మడిగా భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించి తగిన బుద్ధి చెప్పేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని హెచరించారు. అన్ని బీసీ కుల సంఘాలు కూడా వ్యక్తిగత స్వార్థం కోసం కాకుండా జాతి మనుగడకు కృషి చేయాలని సూచించారు. అన్ని కుల సంఘాలు కూడా ఈవిషయం గురించి వెంటనే స్పందించి మీమీ కులాలకు మేలు చేసేందుకు తగిన చర్యలు తీసుకునేలా భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు లేనిపక్షంలో ఈ అవకాశ రాజకీయ నాయకులు మనల్ని ఓటు బ్యాంకు రాజకీయాలకోసం వాడుకొని వదిలేస్తారని తెలిపారు.



## ఈ నెల 23న 220కెవి సబ్ స్టేషన్ రిపేర్లు

### మిర్యాలగూడ పట్టణం, రూరల్, పిడి పల్లి, త్రిపురారం లకు విద్యుత్ కు అంతరాయం

మిర్యాలగూడ, మే 22:-(నవభూమి ప్రతినిధి) మిర్యాలగూడ 220కేవీ సబ్టేషన్లో మం మ్మతుల కారణంగా ఈ నెల 23 గురువారం ఉదయం 7 గంటల నుండి 9గంటల వరకు 220కెవి సబ్ స్టేషన్ నుండి సరఫరా అయ్యే అన్ని 33 కెవి ఫీడర్లకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని మిర్యాలగూడ విద్యుత్ అధికారులు తెలిపారు. దీనివలన మిర్యాలగూడ మున్సిపాలిటీ మొత్తం, మిర్యాలగూడ రూరల్ మండలంలోని అన్ని గ్రామాలకు, త్రిపురారం మండలంలోని నాలుగు సబ్ స్టేషన్లు త్రిపురారం, నీలాయగూడెం, మాటూరు, పెద్దదేవులపల్లి ఫీడర్ల క్రింద ఉన్న అన్ని గ్రామాలకి విద్యుత్ అంతరాయం కలుగుతుందన్నారు. అంతరాయానికి వినియోగదారులు, ప్రజలు సహకరించాలని కోరారు.

# సైనిక్‌పురి భవాన్స్ కళాశాలలో డిగ్రీ దరఖాస్తుల స్వీకరణ

## దరఖాస్తులకు ఈ నెల 27న చివరి తేదీ కళాశాల ప్రిన్సిపల్ జి ఎస్ వి ఆర్ కే చౌదరి



వార్త మిర్రర్ ,మల్కాజిగిరి: విద్యార్థుల్లో నైపుణ్యమైన ప్రతిభను వెలికి తీసేందుకు భవన్స్ కళాశాల యాజమాన్యం గత కొన్ని దశాబ్దాలుగా కృషి చేస్తుందని కళాశాల ప్రిన్సిపల్ జి ఎస్ వి ఆర్ కె చౌదరి పేర్కొన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవన్ వివేకానంద కళాశాల సైన్స్, హ్యూమానిటీస్ ,కామర్స్ సైనిక్‌పురి, 1993లో ప్రారంభించడం జరిగిందని నాటి నుంచి నేటి వరకు అత్యున్నత ప్రమాణాలతో విద్యార్థులకు విద్యాభ్యాసాన్ని అందించడమే ముఖ్య ఎజెండా గా కళాశాల యజమాన్యం ముందుకు కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.2024-25 సంవత్సరానికి కళాశాల అందించే ప్రోగ్రామ్‌లు , వివిధ కోర్సుల గురించి మీడియాకు ప్రిన్సిపాల్ వివరించారు.యు జి కోర్సుల కోసం 2024-25 అడ్మిషన్ల గురించి వివరించారు. డిగ్రీ చదువుకునే విద్యార్థులు ఈనెల 27 లోపు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. భవాన్స్ డిగ్రీ కళాశాలలో 1200 సీట్లు ఉండగా ఇప్పటికీ 1500 మంది దరఖాస్తులు చేసుకున్నారని మరికొన్ని కోర్సులలో ఖాళీలు ఉన్నాయని విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు.జూన్ 14 నుంచి డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతి క్లాసులు మొదలవుతాయని తెలిపారు. కళాశాల యొక్క విశిష్ట త,క్రీడలు, క్లబ్‌లు, పాఠ్యేతర కార్యకలాపాలు ఇతర ప్రధాన అంశాల గురించి తెలిపారు. ఇతర ప్రైవేట్ కళాశాలల కంటే తక్కువ ఫీజు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ప్రతి సంవత్సరం అనేక అగ్రశ్రేణి కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు యాజమాన్యం ఎంతో సహకరిస్తుందని పేర్కొన్నారు . స్టార్ కాలేజీ స్కీమ్ కింద కళాశాల అనేక నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను ఉచితంగా అందిస్తోందనీ తెలిపారు.2023-24 సంవత్సరానికి డిగ్రీ, పీజీ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 95.5 % ,98.5 % గా ఉన్నదని పేర్కొన్నారు. అదేవిధంగా భవన్స్ కళాశాలలో వాణిజ్య శాఖలో రెండు కొత్త కోర్సులను ప్రారంభిస్తుందని తెలిపారు.అవి దీనిలో భాగంగా బీకాం ఫైనాన్స్ , బీకాం బిఎఫ్ ఎస్ఐ (బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ & ఇన్సూరెన్స్) కొత్త కోర్సులను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. మెండుగా ఉద్యోగ అవకాశాలు ఈ కోర్సు చేసిన వారికి ఉంటుందన్నారు. ఈ సంవత్సరం, ప్రభుత్వం బీకాం ఫైనాన్స్ కోర్సు కోసం టాప్ 15 కళాశాలలను ఎంపిక చేసిందనీ వాటిలో భవన్‌లోని వివేకానంద కళాశాల ఒకటి అని పేర్కొన్నారు.ఇప్పటివరకు కళాశాలలో 1200 సీట్లకు గాను 1500 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. బి ఎస్ సి కోర్సుల్లో కొన్ని ఖాళీలు ఉన్నాయని విద్యార్థులు ఈనెల 27 లోగా www.bhavansvc.ac.in వెబ్ సైట్ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, టెక్నికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి: భూక్య సంతోష్ నాయక్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : తుర్కపల్లి మండల లోని వివిధ తండాల్లో తీన్మార్ మల్లన్న కు మద్దతుగా నల్లగొండ, ఖమ్మం వరంగల్, పట్టబద్రుల ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా వివిధ గ్రామాల్లో ప్రచారం చేయడం జరిగింది, అట్టడుగు వర్గాల నుంచి కష్ట సుఖాలు తెలుసుకున్న వ్యక్తిగా ఒక బహుజన బీసీ బిడ్డగా ప్రశ్నించే గొంతు తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించి, ఉద్యోగ, నిరుద్యోగుల సమస్యపై పోరాటం చేసే వ్యక్తిగా చట్టసభల్లోకి పంపించాలని మల్లన్న గెలిస్తే మన సమస్యలు పరిష్కారం అవుతాయని, గతంలో జీవో నెంబర్ 46 పైన మల్లన్న ఎన్నో పోరాటాలు చేశారు, అతి సమస్యను పరిష్కరించే దిశగా మల్లన్న నిరుద్యోగులకు హామీ ఇవ్వడం జరిగింది, దిక్కులేని బాధితులకు అండగా నిలబడి, కరోనా టైంలో తన మానవత్వాన్ని చాటుకున్న వ్యక్తి మల్లన్న కాబట్టి అత్యధిక మెజార్టీతో మల్లన్న ని గెలిపించాలని వివిధ ఓటర్లను కలసిన, లంబాడి హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మల్లన్న గారి టీం పాల్గొనడం జరిగింది

# దాడులు చేసిన వారిపై కేసు నమోదు చేయాలి



మందమర్రి మే 22: వార్త మిర్రర్ ప్రతినిధి : ఇటీవల చెన్నూరు మండలం సుద్దాల, కంచనపల్లి గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఇళ్లల్లోకి అక్రమంగా చొరబడి, కార్యకర్తలపై వారి కుటుంబ సభ్యులపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడులు చేసి, గాయపరచారని వారిపై కేసు నమోదు చేసి, చుట్టూ రీత్యా చర్యలు తీసుకోని, బాధితులకు న్యాయం చేయాలని బిఆర్ఎస్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్ కోరారు. బుధవారం చెన్నూరు పట్టణంలోని పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సిఐ రవీందర్ ను కలిసి, కేసుల పూర్వపరాలు తెలుసుకొని, దాడికి పాల్పడిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై కేసు నమోదు చేయాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అధికార పార్టీకి వత్తాసుగా వ్యవహరిస్తున్న పోలీస్ అధికారుల తీరును తీవ్రంగా ఖండించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని కోరారు పార్టీ కార్యకర్తలకు అండగా ఎంత దూరమైనా వెళ్ళడానికి తాము సిద్ధంగా ఉన్నామని, కార్యకర్తలేవరు అధైర్య పడ్డోదని, కార్యకర్తలకు పార్టీ అన్ని వేల తోడు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాంలాల్ గిల్డా, ఎంపిపి మంత్రి బాపు, కౌన్సిలర్ రేవెల్లి మహేష్, నాయకులు అనిల్, అసంపల్లి శ్రీనివాస్, మహిళా నాయకురాలు భారతి లు పాల్గొన్నారు.



## పాఠశాలకు మెయిన్ గేట్ బహుకరించిన పూర్వ విద్యార్థులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 22 : రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో 1998-99 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు కలిసి గ్రామ హైస్కూల్లో 25000 రూపాయల విలువగల మెయిన్ గేట్ ను చేయించి ప్రధానోపాధ్యాయులకు అందించారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలకు తమ వంతు ఎంతో కొంత సహాయం చేయాలని ఉద్దేశంతో అందరం కలిసి చేశామని వారన్నారు.. వీరు చేసిన సహాయానికి ప్రధానోపాధ్యాయులు అభినందించారు. మాజీ ఎంపీపీ కాటిపల్లి గంగారెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్లు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి ::: ట్రాఫిక్ ఎస్ఐ మోహన్‌బాబు

మిర్యాలగూడ, మే 22:-( వార్త మిర్రర్) ఆటో రిక్షా డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని మిర్యాలగూడ ట్రాఫిక్ పోలీస్ ఎస్ఐ మోహన్ బాబు యాదవ్ కోరారు. బుధవారం స్థానిక ఎన్ఎస్పీ క్యాంపు రాజీవ్ స్టేడియంలో ఆటో రిక్షా డ్రైవర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలువురు డ్రైవర్లు యూనిఫాం తప్పనిసరిగా ధరించాలని, వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ అన్ని వెంట ఉంచుకోవాలని కోరారు. ఓవర్ లోడ్ ఉంటే తగు చర్యలు తప్పవన్నారు. పట్టణ ప్రధాన రోడ్లపై ఎక్కడ బడితే అక్కడ ఆపవద్దన్నారు. అసాంఘిక శక్తులు, అపరిచితులకు ఆటోలో తీసుకోవద్దని సలహా ఇచ్చారు. ఆటో నిలిపేందుకు సూచించిన ప్రదేశాల్లోనే నిలపాలన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మన్ సింగ్, కోడైరెక్క కిరణ్ కుమార్, సుమన్ నాయక్ ఉన్నారు.



## ఏక రూప దుస్తులు సకాలంలో అందజేయాలి

మందమర్రి మే 22: వార్త మిర్రర్ ప్రతినిధి : పాఠశాలలు ప్రారంభం అయ్యేలోపు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సకాలంలో పాఠశాల ఏక రూప దుస్తులు అందజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ సూచించారు. బుధవారం ఆయన మండల కేంద్రంలోని, మండలంలోని సారంగపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఏకరూప దుస్తుల కొట్టు కేంద్రాన్ని సందర్శించి, యూనిఫాం లు తొందరగా కుట్టి, సకాలంలో విద్యార్థులకు అందజేయాలని ఆదేశించారు. అనంతరం చిర్రకుంట, సారంగపల్లి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాల పనులను పరిశీలించి, పనులను తొందరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్, సంబంధిత అధికారులు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి: మిడిదొడ్డి శ్రీనివాస్



నడిగూడెం మే 22(వార్త మిర్రర్) : నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి గార్ల ఆదేశాల మేరకు పట్టబద్రుల ఎన్నికల్లో ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కరివిరాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మిడిదొడ్డి శ్రీనివాస్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో గత ప్రభుత్వం పై పది సంవత్సరాలు పాటు అలుపెరుగని పోరాటం చేసిన ప్రశ్నించిన గొంతుక,తీన్మార్ మల్లన్న కు సీరియల్ నెంబర్ 2లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆయన ను అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కోరారు.

# స్నేహితుని కుటుంబానికి రూ.1.65 లక్షల ఆర్థికసాయం అందజేత



చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన పానుగుళ్ల వెంకటేశం గౌడ్ ఈనెల 12న అనారోగ్యంతో మృతిచెందారు. బుధవారం కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదినకర్మకు వెంకటేశంతో పాటు 1985-86 విద్యాసంవత్సరంలో గుండ్రాంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన తోటి మిత్రులు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించారు. పూర్వ విద్యార్థులంతా కలిసి సేకరించిన రూ. 1.65 లక్షల నగదును మృతుడి కుమారుడు శివకుమార్ కు ఆర్థిక సాయాన్ని అందజేసి అండగా నిలిచారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కొయగూర శ్రీనివాస్ (సన్నీ), కంచర్ల కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, తాటి ధనుంజయ, గోలి శ్రీనివాసులు, వీరమల్ల శ్రీనివాస్, గోపగోని అంజయ్య, శివశెట్టి సుదర్శన్, ఉప్పల అంజయ్య, కొండ శేఖర్ రెడ్డి పైళ్ల మల్లేశం, గరిషె వెంకటేశం, చెరుకుపల్లి నరేందర్, కొయగూర లింగస్వామి, మారగోని జంగయ్య, అండాలు, బెదరకోట యాదయ్య, కెఎల్ వీ. ప్రసాద్, బండమీది కిషన్ తదితరులు పాల్గొన్నారు.





## బాల నరసింహ స్వామి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

### పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి

చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మున్సిపాలిటీలోని పురాతన దేవాలయం శ్రీ బాల నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవంలో భాగంగా బుధవారం రోజు శివాలయం నుండి శ్రీ బాల నరసింహ స్వామి దేవాలయం వరకు ఉత్సవ విగ్రహాలను ఊరేగించడం జరిగింది అనంతరం గురువారం రోజు శ్రీ బాల నరసింహ స్వామి గుడి వద్ద కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తారని పాలకవర్గం తెలిపింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, పోకల దేవదాసు, గంట శ్రీనివాసరెడ్డి, ఎరుపుల పరమేష్, బెల్లీ సత్తయ్య, బోరరెడ్డి, జిట్ట చంద్రకాంత్, వనమా వెంకన్న, రెముడాల లింగస్వామి, శ్రీకాంత్ చారి తదితరులు పాల్గొన్నారు

# పోస్టల్ ఇన్సూరెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి




## జిల్లా పోస్టల్ సూపర్డెంట్ వడ్లమూడి వెంకటేశ్వర్లు

నడిగూడెం,మే,22(వార్త మిర్రర్) : పోస్టల్ ఇన్సూరెన్స్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సూపరిండెంట్ వడ్లమూడి వెంకటేశ్వర్లు అన్నారు.నడిగూడెం మండలంలోని వల్లాపురం గ్రామానికి చెందిన పల్లా రవీందర్ రెడ్డి ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందారు ఈయన 396 రూపాయలు చెల్లించి పోస్ట్ ఆఫీస్ లో టాటా ఏఐజి ప్రమాద బీమా చేయించుకోవడంతో ప్రమాద బీమా కింద పది లక్షల రూపాయల చెక్కును మృతుని భార్య పల్లా సునీత కు జిల్లా సూపర్డెంట్ వెంకటేశ్వర్లు,పోస్టల్ అధికారులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టాటా ఏఐజి ప్రమాద బీమా పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా పోస్ట్ ఆఫీస్ లో 300 రకాలు సేవలు మనకు అందుబాటులో ఉన్నాయని గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పోస్టల్ మేనేజర్ రాజేష్ రెడ్డి గ్రామ మాజీ సర్పంచ్ వట్టికూటి చంద్రయ్య, హుజూర్నగర్ పోస్ట్ మాస్టర్ షేక్ ఖాజామియా,సొసైటీ డైరెక్టర్ వెంకన్న,నూకపొంగు ఈదయ్య,రామకోటి,పోస్టల్ ఉద్యోగులు జరీనా,రమేష్,మణికంఠ, రామనర్సయ్య,ఉప్పలయ్య,కావ్య తదితరులు పాల్గొన్నారు....

# ఐఐసీటీలో ఘనంగా స్మైలింగ్ బుద్ధ గోల్డెన్ జూబ్లీ వేడుకలు స్వర్ణోత్సవ వేడుకలు





సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 22: భారతదేశం లో తొలిసారి దేశంలో నిర్వహించిన అణుపరీక్ష(స్మైలింగ్ బుద్ధ) జరిగి యాభై ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ అకాడమీ ఆఫ్ (సైన్సెస్ (టీఏఎస్), నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్, ఇండియా (ఎన్ఏఎస్ఐ) లోకల్ చాప్టర్ సయుంక్త ఆధ్వర్యంలో గోల్డెన్ జూబ్లీ వేడుకలను తార్నాక ఐ ఐసిటీలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా అటామిక్ ఎనర్జీ కమిషన్ మాజీ చైర్మన్, కేంద్ర కేబినెట్ శాస్త్ర సాంకేతిక సలహా కమిటీ మాజీ చైర్మన్ పద్మభూషణ్ డా. ఆర్. చిదంబరం పాల్గొని మే 1974 టెస్ట్ అండ్ బియాండ్ అనే అంశంపై మాట్లాడుతూ భారత దేశంలో తొలిసారి అణుపరీక్షలను 75 మందితో కూడిన బృందం నిర్వహించిందన్నారు. ఈ బృందంలో తాను కూడా సభ్యుడిగా వ్యవహరించానని గుర్తు చేశారు. అణుపరీక్ష నిర్వహించినప్పుడు ఆ శక్తితో అక్కడున్న రాళ్లు ఆవిరై కరిగిపోయాయన్నారు. అణుపరీక్షలతో దేశం మొత్తం గర్వపడిందన్నారు. ఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న తమ పరిశోధనలకు అండగా నిలిచాయన్నారు. న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ (ఎన్ఎఫ్సీ) చైర్మన్, చీఫ్ ఎగ్జిక్యూటీవ్ డా... కోమల్ కపూర్, టీఏఎస్ అధ్యక్షులు, సీసీఎంబీ మాజీ డైరెక్టర్ డా.మోహన్ రావు మాట్లాడుతూ దేశం గర్వించతగిన ఇలాంటి గొప్ప సంఘటనలను గుర్తు చేసుకోవడం ద్వార నేటి యువతను ప్రేరేపించవచ్చని తెలిపారు. అందుకోసం స్మైలింగ్ బుద్ధ స్వర్ణోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణ సైన్స్ అకాడమి తెలంగాణాలో సైన్స్ ను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మరిన్ని కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అకాడమీ ఆఫ్ సైస్సెస్ డాక్టర్ మోహన్ రావు, ప్రొఫెసర్ సత్యనారాయణ తదితరులు డా. చిదంబరంను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీఏఎస్ ప్రధాన కార్యదర్శి, ఒ.యూ మాజీ వైస్ చాన్సలర్ ప్రొ. ఎస్. సత్యనారాయణ, కోశాధికారి ప్రొ. ఎస్ఎం. రెడ్డి, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యురాలు డా.ఏ. జ్యోతి, యూజీసీ మాజీ సభ్యులు శివరాజ్ తధితరులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిపించండి

## పరిశ్రమల్లో స్థానికులకు 80% ఉద్యోగాలు

## ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి ఐతగోని రాఘవేంద్ర గౌడ్





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 22 : తెలంగాణ రాష్ట్రంలో గత పదేళ్లుగా పట్టిపీడిస్తున్న నిరుద్యోగ సమస్యకు పరిష్కారం కావాలంటే నల్గొండ , ఖమ్మం , వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపించాలని ఐతగోని రాఘవేంద్ర గౌడ్ అన్నారు . ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాఘవేంద్ర గౌడ్ మాట్లాడుతూ... అవకాశవాదంగా ఉద్యోగాల పేరుతో రాజకీయ పార్టీలు నిరుద్యోగులను నిలువునా మోసం చేస్తున్నాయని విమర్శించారు . ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేస్తే మార్పు తప్పకుండా వస్తుందన్నారు . గత పదహారేళ్లు జర్నలిస్టుగా ప్రజా సమస్యలపై గళమెత్తుతూ పనిచేస్తున్నానని అన్నారు . ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఉపఎన్నికల్లో 20వ నెంబర్ కు మొదటి ప్రాధాన్యతను ఇచ్చి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు . తాను గెలిస్తే పరిశ్రమలలో స్థానికులకు 80 శాతం ఉద్యోగ అవకాశాలకు కృషి చేస్తానని , జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని , ప్రభుత్వ టీచర్లకు ప్రమోషన్లు , ట్రాన్స్ పర్ల ప్రక్రియ సజావుగా జరిగే విధంగా కృషి చేస్తానని , ప్రభుత్వ ఉద్యోగులందరికీ పాత పింఛన్ విధానం , జీవో నెంబర్ 46 రద్దుకు కృషి చేస్తానని , అర్హులైన జర్నలిస్టుల అందరికీ ఇంటి నిర్మాణం , 50 లక్షల ప్రమాద బీమా , నెలసరి జీతానికి కృషి చేస్తానని అన్నారు . ప్రైవేటు పాఠశాలలు , కళాశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ హెల్త్ కార్డులు , పట్టభద్రులైన నిరుద్యోగులకు కనీస భృతి 10 వేల రూపాయలు ప్రతినెల వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు . ఈ విలేకరుల సమావేశంలో ఐతగోని నర్సింహా, నిమ్మల స్వామి, బోరేం నవీన్ రెడ్డి, ఐతగోని విష్ణు,ప్రవీణ్, శ్రీనివాస్ రాకేష్ , జయంత్ , ఉమేష్ , సాయి శివ , డాక్టర్ విద్యా రాణి తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 22 : చౌటుప్పల్ మండల కేంద్రంలోని ఎం.ఎస్ గార్డెన్ లో బుధవారం 1983– 84 బ్యాచి పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరుపుకున్నారు. చౌటుప్పల్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు విద్యాభ్యాసం చేసిన సుమారు 70 మంది పూర్వ విద్యార్థులు బుధవారం ఒకే వేదికపై కలుసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమానికి ఆహ్వానించి పూల బొకేలు అందజేశారు. శాలువాలతో ఘనంగా సన్మానించారు. అంతకు ముందు తమ గురువుల చేత జ్యోతి ప్రజ్వలన చేయించి తమ కార్యక్రమాన్ని ప్రారంభించుకున్నారు. ఈ సందర్భంగా తరగతి గదిలో చేసిన చిలిపి చేష్టలు, అలనాటి, మధురస్మృతులను నెమరు వేసుకున్నారు. ఆట, పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి ఇస్మాయిల్, వీరమల్ల శ్రీమన్నారాయణ, స్వామి గౌడ్, ఊడుగు వెంకటేష్ గౌడ్, పోలోజు భాస్కరాచారి, పాశం రఘుపతి, ఎస్ కే జానీపాషా, రాజపేట అశోక్, బొబ్బిల్ల ధనేష్, ఉస్మాన్, జగదీష్ ముజీబ్, మహాలక్ష్మి జయమ్మ, మేనమ్మ, పద్మ, పద్మజ, సంధ్యారాణి, జ్యోతి, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ సీఎం జూమ్ మీటింగ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ మే 22 వార్త మిర్రర్ : ఖమ్మం,నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో భాగంగా బుధవారం నాడు ఖమ్మం,నల్గొండ,వరంగల్ ఎమ్మెల్యేలు,ఇన్చార్జి మంత్రులు, అభ్యర్థితో జూమ్ మీటింగ్ లో పాల్గొని ప్రసంగించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈ జూమ్ మీటింగ్ లో తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం అని,ఇంగిత జ్ఞానం లేని కేసీఆర్ ముక్కు నేలకు రాసినా ఈ విజయాన్ని ఆపలేడు అని ఆయన అన్నారు.లక్షకు పైగా మెజారిటీ పక్కా అని ఈ ఉప ఎన్నిక సూత్రధారులు ఎవరో ప్రజలకు తెలుసు అని బీఆర్ఎస్, బీజేపీలకు ఓటు అడిగే నైతిక హక్కు లేదు అని అన్నారు.ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుకకు పట్టం కట్టండి అని ఆయన అన్నారు.తీన్మార్ మల్లన్న పై 100 కేసులు ఉన్నాయని బీఆర్ఎస్ వారు అంటున్నారని, గత ముఖ్యమంత్రి నియంత పోకడను, ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నించినందుకు, వేలెత్తి చూపినందుకే ఈ అక్రమ కేసులు బనాయించి, తిప్పిన పోలీస్ స్టేషన్ తిప్పకుండా.. జైల్లో పెట్టి పైశాచికానందం పొందారని అన్నారు.గత ఎన్నికల్లోనే తీన్మార్ మల్లన్న గెలిచేవాడని,గత ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చారని అన్నారు. ఈ ఉప ఎన్నిక బీఆర్ఎస్ వైఫల్యంతో వచ్చిందని.. పట్టభద్రులంతా తీన్మార్ మల్లన్నను గెలిపించి, ప్రశ్నించే గొంతుకు పట్టం కట్టి చట్టసభకు పంపాలని కోరారు.



## సికింద్రాబాద్ లో ఘనంగా మాజీ కార్పొరేటర్, సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 22 : సీతాఫల్మండి మాజీ కార్పొరేటర్, సికింద్రాబాద్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, మున్నూరు కాపు ముద్దుబిడ్డ ఆదం విజయ్ కుమార్ నేడు జన్మదిన వేడుకలు నాయకులు, కార్యకర్తలు, మున్నూరు కాపు కులస్తుల మధ్యన ఘనంగా జరుపుకున్నారు. సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేస్తున్నట్లు మున్నూరు కాపు సంఘం ప్రతినిధి గర్ష మోహన్ రావు, ఆయన కుమారుడు ఘర్ష అక్షిత్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదం విజయ్ కుమార్ అభిమానులు ఆకుల సంపత్,సంజయ్ కుమార్,నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించిన డాక్టర్ వెంకట్‌రెడ్డి

పీ.ఏ.పల్లి మే 22 వార్త మిర్రర్ : పీఏ పల్లి మండలం బాలాజీ నగర్ గ్రామ పంచాయతీ కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త మేగావత్ గోవింద్ కూతురు పార్వతి కొద్ది రోజుల క్రితం ఆరోగ్య సమస్యల రీత్యా నల్లగొండలోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఉన్నారు.నిరుపేద కుటుంబానికి చెందిన వారు అని తెలుసుకున్న పీఏ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి నిమ్స్ హాస్పిటల్ లో మేగావత్ గోవింద్ వారి కూతురు పార్వతిని పరామర్శించి నిమ్స్ డాక్టర్లతో చర్చించి మెరుగైన చికిత్స అందించవలసిందిగా ఆయన కోరారు.పార్వతీ కి హాస్పిటల్ ఖర్చుల నిమ్మితం తన వంతు సాయంగా 20 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుంది. పార్వతి కుటుంబసభ్యులు డాక్టర్ వెంకట్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.



## పెండింగ్‌లో ఉన్న బోధన బోధనేతర సిబ్బంది సమస్యల పరిష్కరించాలని ఓయూ ఇన్చార్జి విసి దాన కిషోర్ కు వినతి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 22..... దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న బోధన, బోధనేతర సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బోధన, బోధనేతర ఉద్యోగ సంఘాల నేతలు ఇంఛార్జ్ ఉపకులపతి యం. దానకిశోర్ ను కోరారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ తో పాటు అద్యాపకుల పదవీ విరమణ వయస్సును 65ఏళ్లకు పెంచేందుకు ప్రభుత్వంతో మాట్లాడాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు దానకిశోర్ సానుకూలంగా స్పందించారని ఉస్మానియా విశ్వవిద్యాలయ టీచర్స్ అసోసియేషన్ ఔటా ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం మల్లేశం తెలిపారు. సీపీఎస్ తో పాటు వయోపరిమితి పెంపు కోసం ప్రభుత్వంతో మాట్లాడతానని చెప్పినట్లు వెల్లడించారు. ఓయూ ఇంఛార్జ్ ఉపకులపతిగా పదవీబాధ్యతలు చేపట్టిన సీనియర్ ఐఏఎస్ అధికారి దానకిశోర్ కు ఔటా తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు, డాక్టర్ కొర్రెముల శ్రీనివాస్ తో పాటు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.



## ఓయూ నూతన ఇంచార్జ్ విసిసీ దాన కిషోర్‌కు ఓయూ సమస్యలపై ఏబీవీపీ వినతి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 22.... ప్రపంచ ప్రఖ్యాత గాంచిన ఉస్మానియా యూనివర్సిటీకి ఇన్చార్జి విసి గా బాధ్యతలు స్వీకరించిన సీనియర్ ఐఏఎస్ అధికారి దాన కిషోర్ ను ఏబీవీపీ రాష్ట్ర నాయకులు, ఓయూ ప్రతినిధి బృందం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన కు శుభాకాంక్షలు తెలిపారు.ఉస్మానియా యూనివర్సిటీలో గత కొన్ని సంవత్సరాలుగా నెలకొన్న సమస్యల పై, కరోనా తర్వాత ఇప్పటివరకు అకాడమిక్ వాతావరణం నెలకొల్పలేని పరిస్థితుల గురించి, కొంతమంది ప్రొఫెసర్లు చదువులు చెప్పకుండా అడ్మినిస్ట్రేషన్ కే పరిమితమైన వ్యక్తుల గురించి, ఉస్మానియా యూనివర్సిటీలో ప్రతి విషయాన్ని క్లుప్తంగా వారికి వివరించి ఎక్కువ సమయాన్ని ఓయూ కి కేటాయించి విశ్వవిద్యాలయ అభ్యున్నతికి కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ఆక్రమణకు గురవుతున్న రుద్రప్ప చెరువు, 40 ఎకరాలకుపైగా ఆక్రమణ




మిర్యాలగూడ, మే 22:-( వార్త మిర్రర్) నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం రుద్రారం గ్రామపంచాయతీ పరిధిలోని రుద్రప్ప చెరువు ఆక్రమణకు గురవుతున్నదని తెలుసుకున్న ఆర్డీఓ జి.శ్రీనివాస రావు, తహసీల్దార్ ఎన్.హరిబాబు, సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ బాలాజీనాయక్ తమ సిబ్బందితో కలిసి బుధవారం చేరుకుని సర్వే చేపట్టారు. సుమారు 320 ఎకరాల మేర విస్తరించి ఉన్న చెరువు సుమారు 100 ఎకరాల వరకు ఆక్రమణకు గురైందని ప్రాథమిక అంచనా. కొంతమంది చెరువు శిఖంభూమి చదును పంట పోలాలుగా మారుస్తున్నారని తెలుసుకున్న అధికారులు నాలుగు సర్వే బృందాలుగా ఏర్పడి యుద్ధప్రాతిపదికన సర్వే చేస్తున్నారు. సర్వేలో ఇప్పటివరకు సుమారు 40 ఎకరాలు ఆక్రమణకు గురైందని తేలిందని ఆర్డీఓ శ్రీనివాస్ రావు, తహసీల్దార్ హరిబాబు తెలిపారు. రెవెన్యూ అధికారులు సర్వే చేయిస్తుండగా నీటిపారుదల శాఖ అధికారులు ఎవరు లేక పోవడం విశేషం. ఆర్డీఓ శ్రీనివాస్ రావు వెంటనే ఆ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు ఫోన్ చేసి సర్వే జరుగుతుందని వెంటనే హద్దురాళ్ళు పాతించాలని ఆదేశించారు. అదేవిధంగా అలుగు పునర్నిర్మించాలని, గరిష్ఠ నీటిమట్టం (ఎఫ్టీఎల్) ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు ఆ శాఖ అధికారులను ఆదేశించారు. చెరువులను ఖబ్జా చేస్తే సహించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని, క్రిమినల్ కేసులు పెడతామని ఆర్డీఓ, తహసీల్దార్ హెచ్చరించారు. సర్వేలో ఆర్ఐ టీ.రామకృష్ణ, సర్వేయర్లు నాగార్జున, ఎండీ. ఖదీర్, సత్యనారాయణలు నిర్వహించారు. నెల క్రితం మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామపంచాయితీ పరిధిలోని వెంకటాద్రిపాలెం శివారు చెరువు శిఖం ఖబ్జాకు గురవుతుండగా ఆర్డీఓ, తహసీల్దార్ సర్వే జరిపించి ఆక్రమణకు గురైన సుమారు 16 ఎకరాలను స్వాధీనం చేసుకుని హద్దు రాళ్లు పాతించారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ డ్రైవర్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఒక చీటర్

## బిజెపి రాష్ట్ర నాయకులు కొప్పు భాష



చింతపల్లి,వార్తమిర్రర్ మే 22 : చింతపల్లి మండల కేంద్రంలో ని బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు శివర్ల రమేష్ ఏర్పాటు చేసిన చింతపల్లి మండల ఎమ్మెల్సీ కోఆర్డినేటర్ల సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర నాయకులు దేవరకొండ నియోజకవర్గ కోఆర్డినేటర్ కొప్పు భాష సమావేశం అనంతరం చింతపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లోని పట్టబడిలో కలిసి ఓటును అభ్యర్థించడం జరిగింద. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రార్థనగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అధికార పార్టీ పక్షాన పోటీ చేస్తూ ప్రశ్నించే గొంతుకను అని చెప్పుకోవడం సిగ్గుచేటు తీన్మార్ మల్లన్న ఒక చీటర్,ఒక బ్లాక్మెయిల్ బి,ఆర్,ఎస్ పార్టీ అనేది ఓడిపోయిన అధ్యయనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల కోఆర్డినేటర్లు చేనమోని రాములు, గోపిడి అనిల్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఎగిరి శెట్టి అనిత, మండల ప్రధాన కార్యదర్శి, మండల కోఆర్డినేటర్లు బొడ్డు మహేష్ గౌడ్,, కుకుడపు రామకృష్ణ, ధరణీపతి రమణారావు, గుర్రం వెంకటరమణ,గొడుగు శ్రీనివాస్,ఏర్పుల యాదగిరి,సముద్రాల నగేష్,సీనియర్ నాయకులు కనిగిరి గోవర్ధన్,,వెన్నమ్ శేఖర్, సందుపట్ల రాజేశ్ సాగర్,గజ్జె అభినవ్, కుందేళ్ళ చెన్నయ్య,గడ్డి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ వేదిగా అట్టహాసంగా జాతీయస్థాయి జీవ వైవిధ్య దినోత్సవ వేడుకలు

## భాగస్వామ్యమైన జాతీయ, రాష్ట్రస్థాయి అధికార ప్రముఖులు, అవార్డు గ్రహీతలు



విశాఖపట్నం వార్త మిర్రర్ : విశాఖపట్టణం అన్ని వర్గాల ప్రజల సమష్టి కృషి, భాగస్వామ్యంతోనే జీవ వైవిధ్య పరిరక్షణ సాధ్యమవుతుందని, తద్వారా 2030 నాటికి అన్ని రంగాలకు సుస్థిరమైన పర్యాణాభివృద్ధి ఫలాలు అందుతాయని, ఆ మేరకు ఆంధ్రప్రదేశ్ బయో డైవర్శిటీ బోర్డు తీవ్ర కృషి చేస్తోందని రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు చిరంజీవి చౌదరి (ఐ.ఎఫ్.ఎస్) పేర్కొన్నారు. సుస్థిర పద్ధతిలో ప్రయోజనాలు అందించేందుకు, జీవ వైవిధ్య పరిరక్షణ లక్ష్యాలను సాధించేందుకు ప్రణాళికాయుత చర్యలతో ముందుకెళుతోందని ఉద్ఘాటించారు. 1. జీవ వైవిధ్య పరిరక్షణ, 2. జీవ వనరుల స్థిరమైన వినియోగం, 3. అన్ని వాటాదారుల మధ్య జీవ వనరుల న్యాయమైన, సమానమైన భాగస్వామ్యం అనే మూడు ప్రధాన లక్ష్యాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవ వైవిధ్య బోర్డు నిర్దేశించుకుందన్నారు. అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏయూ కన్వెన్షన్ హాలులో బుధవారం నిర్వహించిన జాతీయ స్థాయి జీవ వైవిధ్య దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవ వైవిధ్య బోర్డు అన్ని స్థానిక సంస్థల స్థాయిలో బయోడైవర్సిటీ మేనేజ్మెంట్ కమిటీల (BMCలు) ద్వారా వివిధ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. జాతీయ స్థాయిలో– జాతీయ బయోడైవర్సిటీ అథారిటీ (NBA), రాష్ట్ర స్థాయిలో – ఏపీ రాష్ట్ర జీవవైవిధ్య బోర్డు, స్థానిక స్థాయిలో – బయోడైవర్సిటీ మేనేజ్మెంట్ కమిటీలు (BMC\T) పని చేస్తున్నాయని వివరించారు. జీవవైవిధ్య పరిరక్షణ ఆవశ్యకత, స్థిరమైన వినియోగంపై అవగాహన పెంచడానికి ప్రజలు, విద్యార్థులు, వివిధ వర్గాల వారి ప్రమేయం, భాగస్వామ్యంతో ప్రతి సంవత్సరం మే 22న జీవ వైవిధ్య దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. "ప్రణాళికలో భాగస్వామ్యం అవ్వండి" అనే అంశం ఆధారంగా ఈ సంవత్సరం రెండు రోజుల జాతీయ స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. వేగవంతంగా చోటు చేసుకుంటున్న వాతావరణ మార్పులు ఇతర పరిస్థితుల ప్రభావం జీవ వైవిధ్యంపై ఉందని, దానిని దృష్టిలో ఉంచుకొని ప్రణాళికాయుత చర్యలకు రంగం సిద్ధం చేశామని పేర్కొన్నారు. భవిష్యత్తు తరాలకు సుస్థిర ప్రయోజనాలను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవి చౌదరి వెల్లడించారు. సంప్రదాయ జ్ఞానం... ఆధునికతకు అనుసంధానం కావాల్సిన ఆవశ్యకత ఉందని అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని అన్నారు. కేరళ రాష్ట్రంలో ఖానీ గిరిజన తెగ ప్రజలు అందించిన సంప్రదాయ జ్ఞానం ఆధునికతను సంతరించుకొని క్రీడా రంగంలో ఎంతో మందికి ఉపయోగపడుతోందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జీవ వైవిధ్యం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాల ద్వారా ఆహార భద్రత కళ సాకారమవుతుందని పేర్కొన్నారు. జీవ వైవిధ్య పరిరక్షణ, ఇతర లక్ష్యాల సాధనకు ప్రజల భాగస్వామ్యం ఎంత అవసరమో... సరికొత్త సంస్కరణలతో కూడిన విధి విధానాలు కూడా అవసరమని అభిప్రాయపడ్డారు. విద్యా రంగంలో కూడా మరిన్ని సంస్కరణలు రావాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. జీవ వైవిధ్యంలో విశాఖపట్టణం ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకుందని, ఇక్కడ ఎన్నో అవకాశాలు, సహజ వనరులు ఉన్నాయని అన్నారు. ఈ క్రమంలో రాష్ట్ర బయోడైవర్సిటీ బోర్డ్ ద్వారా నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల గురించి చిరంజీవి చౌదరి వివరించారు.

### 50 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఏయూలో బయో డైవర్సిటీ పార్కు: ఏయూ వీసీ

రాబోయే 50 ఏళ్లలో సమాజంలోని అన్ని రంగాల, వర్గాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఏయూ ప్రధాన కేంద్రంగా బయో డైవర్సిటీ పార్కును నెలకొల్పుతున్నామని ఆ దిశగా ఇప్పటికే పలు చర్యలు చేపట్టామని ఆంధ్రా యూనివర్శిటీ వీసీ పీవీజీడీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బోటనీ, జువాలజీ, మెరైన్ లివింగ్ డిపార్ట్మెంట్ల సహకారంతో ఏయూ పరిసరాల్లో పచ్చదనానికి, పర్యావరణ పరిరక్షణకు అనేక చర్యలు చేపట్టామన్నారు. 15 నుంచి 80 ఏళ్ల వయసు కలిగిన 27,800 రకాల వృక్షజాతులు ఏయూలో ఉన్నాయని వెల్లడించారు. జీవ వైవిధ్య పరిరక్షణకు సంబంధించిన అన్ని రకాల కార్యకలాపాలు చేపడుతున్నామని, దాని ఫలితంగానే దేశంలో గుర్తింపు పొందిన రెండు గ్రీన్ యూనివర్శిటీల్లో ఏయూ ఒకటిగా నిలిచిందని అన్నారు. ఆలివ్ రిడ్లే తాబేళ్ల సంరక్షణ, వాటికి ప్రభుత్వాలు, మీడియా ఇచ్చిన ప్రాధాన్యతను గుర్తించిన ఏయూ యాజమాన్యం కన్వెన్షన్ హాలును తాబేలు ఆకారంలో నిర్మించిందని గుర్తు చేశారు. పర్యావరణ పరిక్షణ, జీవ వైవిధ్యానికి ఏయూలో ఇస్తున్న ప్రాధాన్యతకు తగ్గట్టుగా 59 దేశాల నుంచి విద్యార్థులు ఇక్కడ విద్యాభ్యాసం చేస్తున్నారని, వారికి కావాల్సిన ఆహార పంటలను వారే స్వయంగా పండించుకుంటున్నారని తెలిపారు.

ఏపీ స్టేట్ బయో డైవర్శిటీ బోర్డు మెంబర్ సెక్రటరీ బీవీఏ కృష్ణ మూర్తి, విశాఖపట్టణం జిల్లా చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు ఎస్. శ్రీకాంత్ నాథ్ రెడ్డి, జాతీయ బయోడైవర్సిటీ అథారిటీ ప్రతినిధి ప్రొ. హంచినల్ రాయప్ప రామప్ప, వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్శిటీ వీసీ టి. జానకీరామ్ కార్యక్రమంలో భాగంగా ప్రసంగించారు. జీవ వైవిధ్య పరిరక్షణలో అందరూ భాగస్వామ్యం కావాలని, అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. మానవ ప్రేరేపిత నష్టాలను నివారించి... సుస్థిర ప్రయోజనాలను అందుకునే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా అతిథులందరూ అక్కడ వివిధ విభాగాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాళ్లను సందర్శించారు. వేడుకల్లో భాగంగా వివిధ రకాల పుస్తకాలను, బ్రోచర్లను అతిథులు చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం విశిష్ట సేవలందించిన వారికి అవార్డులు, ధృవీరణ పత్రాలు అందజేశారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వివిధ పాఠశాలల విద్యార్థులకు అతిథులు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో డీఎఫ్వో అనంత్ శంకర్, జ్యూ క్యురేటర్ నందినీ సలారియా, రాజమండ్రి సెంట్రల్ జైల్ సూపరింటెండెంట్ రాహుల్, ఉత్తరాంధ్ర జిల్లాల ఫారెస్ట్ డిపార్ట్మెంటు అధికారులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ విభాగాల జిల్లా స్థాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# కొండమల్లేపల్లిలో 2 ద్విచక్ర వాహనాలు ఢీకోని ఇద్దరికీ గాయాలు

కొండమల్లేపల్లి మే 22 వార్త మిర్రర్ : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో బుధవారం రాత్రి దేవరకొండ రోడ్డు ఎమ్మార్వో కార్యాలయం ఎదుట దండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికీ త్రీవ గాయాలయ్యాయి. ప్రమాద సంఘటన చోటుకి పోలీసులు చేరుకొని గాయపడిన వారు దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడినవారు కొండమల్లేపల్లి గ్రామానికి చెందిన పల్లె వెంకటయ్య, కోల్ ముంతల్ పహాడ్ గ్రామానికి చెందిన ఆకారం కృష్ణయ్య పోలీసులు గుర్తించారు.



# భక్తకోటి ఇలవేల్పు సింహాచలం శ్రీ వరాహలక్ష్మి నృసింహస్వామి ఆలయంలో స్వామివారి స్వాతి హెూమం

## వేదమంత్రాలతో పులకించిన సింహగిరి పరవశించిన భక్తజనం

విశాఖపట్నం వార్త మిర్రర్ : ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజల ఆరాధ్య దైవం, భక్తకోటి ఇలవేల్పు సింహాచలం శ్రీ వరాహలక్ష్మి నృసింహస్వామి ఆలయంలో స్వామివారి స్వాతి హెూమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మేరక స్వామివారి స్వాతి హెూమమునకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి ని దర్శించుకున్నారు. ఒకవైపు సర్వాభరణాలతో గోవిందరాజు స్వామి,మరోవైపు శ్రీ సుదర్శన చక్ర పెరుమాళ్ ను వేద మంత్రాలతో మృధు మధుర మంగళ వాయిద్యాలు నడుమ శాస్త్రోక్తముగా పూజాది కార్యక్రమాలు అధిక సంఖ్యలో భక్తులు పూర్ణహుతి లో పాల్గొన్నారు భక్తులకు గోత్రనామాలతో పూజలు జరిపించి వారికి యజ్ఞ ప్రసాదం, భోజన సదుపాయం కల్పించారు. యజ్ఞంలో పాల్గొన్న భక్తులంతా స్వర్ణ కవచ అలంకరణ లో ఉన్న సింహాద్రినాధుడు ను దర్శించుకుని సేవించుకున్నారు. యజ్ఞం మహా పూర్ణాహుతిలో ఆలయ అనువంశిక ధర్మకర్త చైర్మన్ శ్రీ పూసపాటి అశోక్ గజపతిరాజు దంపతులు పాల్గొని పూజలు జరిపారు. ఆలయ ఈవో ఎస్ .శ్రీనివాస్ మూర్తి మహా యజ్ఞంలో పాల్గొన్న భక్తులకు ఎక్కడ ఏ విధమైన అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉద్యోగులను అప్రమత్తం చేస్తూ యజ్ఞం ఎంతో ప్రతిష్టాత్మకంగా కనులు విందుగా జరిగేటట్లు భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించారు. ఆలయ ఉద్యోగులు అర్చక పరివారం, వేద పండితులు అధ్యాపకులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొని స్వామిని దర్శించి కున్నారు.



# లక్ష్మీ నరసింహ్మ స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి మే 22 : ఇబ్రహీంపట్నం మండల కేంద్రం సింహగిరి క్షేత్రంలో లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహెూత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మూడు రోజులపాటు ఘనంగా నిర్వహిస్తున్న ఈ మహెూత్సవానికి స్థానిక ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.




# కాసరపు రమేష్ మృతి చాలా బాధాకరం

## చింతపల్లి మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి

చింతపల్లి, వార్తమిర్రర్ మే 22 : చింతపల్లి మండల కేంద్రానికి చెందిన కాసరపు రమేష్ అనే వ్యక్తి మరణించడం చాలా బాధాకరమని చింతపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి అన్నారు. హృదయ సంబంధిత వ్యాధితో అకస్మాత్తుగా మరణించడం చాలా బాధాకరమని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రమేష్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియల ఏర్పాటులో పాల్గొన్నారు. అంతిమయాత్రలో మిత్రులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మన దేవుళ్లతో స్పానిష్ కంపెనీ బిజినెస్

అమెరికాలో వీళ్లకు భలే గిరాకీ కూడా!





శుక్లాంబరధరం విష్ణుం.. ముద్దొచ్చే బొజ్జ గణపతి. కౌసల్య సుప్రజారామ.. నిలువెత్తు వేంకటేశ్వరుడు. తల్లీనిన్ను దలంచి.. చిరునవ్వుల సరస్వతీదేవి. వందే వందారు మందారం ఇందిరానంద కందలమ్..సిరులతల్లి లక్ష్మీదేవి. నాగేంద్రహారాయ త్రిలోచనాయ.. శివాత్మకమైన మహా లింగం. అంతేనా.. తథాగత బుద్ధుడు, కరుణామయుడైన క్రీస్తు, ప్రేమైక జీవులు రాధాకృష్ణులు.. ఇలా అనేకానేక రూపాలు మనల్ని ఆధ్యాత్మిక జగత్తువైపు లాక్కెళ్తాయి. దేనికదే అపురూపం. ప్రతి బొమ్మలోనూ జీవకళ, అంతులేని వింత కాంతి. వీటిని తయారుచేసింది ఏ భారతీయ సంస్థో కాదు. స్పానిష్ లగ్జరీ పోర్స్‌లిన్ బ్రాండ్.. లాడ్రో! స్పెయిన్ నుంచి వచ్చి మరీ మన దేవతల విగ్రహాలను విక్రయించడం వెనుక లాడ్రోకు పెద్ద వ్యూహమే ఉంది. ఇప్పటికే, లాడ్రో వ్యాపారంలో పదకొండు శాతం భారత్ నుంచే జరుగుతున్నది. ఆ వాటా ఇంకొంత పెంచాలన్నది ఆలోచన. పాశ్చాత్య శిల్పాలు, గృహాలంకరణ వస్తువులు కూడా విక్రయిస్తున్నా.. 'స్పిరిట్ ఆఫ్ ఇండియా' కలెక్షన్‌లో భాగమైన దేవతా మూర్తులకే గిరాకీ ఎక్కువ. వీటి ధరలు ఎనిమిదివేల రూపాయల నుంచి రెండున్నర కోట్ల వరకూ ఉంటాయి. ఈ మధ్యే లిమిటెడ్ ఎడిషన్‌గా తీసుకొచ్చిన 'కృష్ణార్జున-గీతా సందేశం' విగ్రహాలు శరవేగంగా అమ్ముడవుతున్నాయి. ధర అక్షరాలా ముప్పై తొమ్మిది లక్షలు. కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వర స్వామి విగ్రహానికి లభిస్తున్న ఆదరణ ఆ విదేశీ సంస్థను ఆశ్చర్యానికి గురిచేసింది. దీంతో ధరను రూ. పద్దెనిమిదిన్నర లక్షల నుంచి అమాంతం ముప్పై లక్షలకు పెంచేశారు. ఆన్‌లైన్ విక్రయాలు కూడా గణనీయంగా పెరిగాయని చెబుతున్నారు తయారీదారులు. ఈ మధ్యే లాడ్రో ఢిల్లీలో సువిశాలమైన షోరూమ్‌ను ప్రారంభించింది. 'భారత్‌లో విస్తరించాలనే ప్రయత్నంలో ఇది తొలి అడుగు' అంటారు ఆ సంస్థ సీఈవో అనా రోడ్రిగ్స్. భారతీయ సంస్కృతికి ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పెరుగుతున్నది. ఆ అవగాహన వల్లే కావచ్చు.. స్పిరిట్ ఆఫ్ ఇండియా కలెక్షన్‌కు ఇక్కడి కంటే అమెరికాలోనే గిరాకీ ఎక్కువ' అంటారు ఆమె.







# క్షణాల్లో బనానాతో బర్ఫీ..

**తయారీ విధానమిలా:**

ఒక పాత్రలో కొబ్బరి కోరు, బెల్లం తురుము, పాలు పోసుకుని.. సిమ్ ఫ్లేమ్‌లో స్టవ్ మీద పెట్టుకుని గరిటెతో కలుపుతూండాలి. కాస్త దగ్గర పడుతున్న సమయంలో నెయ్యి, అరటిపండు గుజ్జు, మిల్క్ పౌడర్, ఏలకుల పొడి వేసి గరిటెతో తిప్పుతూండాలి. మిశ్రమం మొత్తం దగ్గర పడగానే.. ఒక బౌల్లోకి తీసుకుని జీడిపప్పు, బాదం ముక్కలతో గార్నిష్ చేసి మూడు నాలుగు గంటల పాటు ఫ్రిజ్‌లో పెట్టుకోవాలి. అనంతరం కావలసిన షేప్‌లో ముక్కలుగా కట్ చేసుకుని సర్వ్ చేసుకోవాలి.

## బనానా జాంగ్రీ బర్ఫీ తయారీకి కావల్సినవి

**అరటిపండ్లు - 3 (చిన్న చిన్న ముక్కలుగా తరిగి మిక్సీ పట్టుకోవాలి)**

**కొబ్బరి కోరు - ఒకటిన్నర కప్పులు, నెయ్యి - 3 టేబుల్ స్పూన్లు,**

**మిల్క్ పౌడర్ - 1 కప్పు, బెల్లం తురుము (జాంగ్రీ) - ముప్పావు కప్పు,**

**ఏలకుల పొడి - అర టీ స్పూన్ (అభిరుచిని బట్టి),**

**చిక్కటి పాలు - పావు కప్పు (కాచినవి),**

**జీడిపప్పు, బాదం ముక్కలు - గార్నిష్‌కి సరిపడా**

# అతిగా ఆలోచిస్తున్నారా?




మిత్ర ఒక ప్రముఖ ఎంఎన్‌సీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. తన పనితీరుతో రెండేళ్లలోనే టీమ్ లీడర్‌గా, నాలుగేళ్లలో ప్రాజెక్ట్ మేనేజర్‌గా ఎదిగాడు. ఆ తర్వాతే అసలు సమస్య మొదలైంది. ప్రతి ప్రాజెక్ట్ గురించీ ఒకటికి పదిసార్లు ఆలోచించేవాడు. పదే పదే మీటింగ్‌లు పెట్టేవాడు. కానీ ఏ నిర్ణయమూ తీసుకునేవాడు కాదు. దాంతో ప్రాజెక్టులు ఆలస్యమయ్యేవి. దీంతో మేనేజ్‌మెంట్ అతని పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేయసాగింది. ఆలోచనల నుంచి తప్పించుకోవాలని ఎంత ప్రయత్నించినా మిత్రకు సాధ్యం కావడంలేదు. ఆఖరుకు కాఫీ తాగాలా, టీ తాగాలా అనే విషయం మీద కూడా అతిగా ఆలోచించడం అతనికే చిరాకు కలిగిస్తోంది.

# చిటికెలో గోధుమ బిస్కట్స్.

గోధుమ బిస్కట్స్ తయారీకి కావలసినవి: గోధుమ పిండి- 2 కప్పులు పంచదార పొడి - ముప్పావు కప్పు పైనే(అభిరుచిని బట్టి పెంచుకోవచ్చు), ఉప్పు - కొద్దిగా, కుకింగ్ సోడా - చిటికెడు పుచ్చగింజలు - 1 టీ స్పూన్ సోంపు - 1 టీ స్పూన్ నువ్వులు - 2 టీ స్పూన్లు, నెయ్యి, నీళ్లు - పావు కప్పు చొప్పున నూనె - డీప్ ఫ్రైకి సరిపడా

తయారీ విధానమిలా: ముందుగా ఒక బౌల్లో గోధుమ పిండి, పంచదార పొడి, ఉప్పు, కుకింగ్ సోడా వేసుకుని బాగా కలుపుకోవాలి. అందులో పుచ్చగింజలు, సోంపు, నువ్వులు, నెయ్యి, నీళ్లు పోసుకుని బాగా కలిపి ముద్దలా చేసుకోవాలి. ఆ ముద్దను 15 నిమిషాల పాటు మూతపెట్టి పక్కన పెట్టుకోవాలి. అనంతరం ఆ మిశ్రమాన్ని మరోసారి బాగా మెత్తగా చేత్తో కలిపి.. చిన్న చిన్న బిస్కట్స్‌లా చేసుకుని.. నూనెలో దోరగా వేయించుకోవాలి.





# లైఫ్ ఈజ్ నాట్ ఫాంటసీ!




బాలీవుడ్ భామ శ్రద్ధాకపూర్ 'సాహో'తో టాలీవుడ్ ప్రేక్షకులకూ సుపరిచితమే. 'ఆశికీ-2'తో యువత మతులు చెదరగొట్టిన శ్రద్ధ ఇండస్ట్రీలో అడుగుపెట్టి పదేండ్లు దాటిపోయింది. గ్లామర్‌తోపాటు నటనకు అవకాశం ఉన్న పాత్రలు ఎంచుకుంటూ ప్రేక్షకులను అలరిస్తున్న శ్రద్ధ పంచుకున్న పర్సనల్ కబుర్లు ఇవి.. తీరిక కుదరాలే గానీ.. మా కుక్కపిల్ల షైలోతో గడపడానికే ప్రాధాన్యం ఇస్తా. ఆ తర్వాతే మరేదైనా! బ్లాస్ట్ మ్యూజిక్ వింటూ రూమ్‌లో డ్యాన్స్ చేయడం నా కాలక్షేపాల్లో ఒకటి. అప్పుడప్పుడూ మనతో మనం ఉండటం కన్నా.. మనవారితో ఉండటంలోనే ఎక్కువ ఆనందం ఉందనిపిస్తుంటుంది. బాగా ఆలోచిస్తే అదే నిజం! సిరిసంపదల కన్నా అనుబంధాలే ప్రధానం. గ్లామర్ ఫీల్డ్‌లో ఉన్నాను కాబట్టి%౅ా% ఫ్యాషన్ ట్రెండ్స్ పాటించక తప్పడం లేదు! కాలేజ్ డేస్‌లో నన్ను చూస్తే ఈ అమ్మాయికి అసలు ఫ్యాషన్‌కు స్పెల్లింగ్ కూడా రాదేమో అనుకునే వాళ్లేమో. నాకు నచ్చినట్టుగా ఉండేదాన్ని. కాలేజీ రోజుల్లో అమ్మమ్మ బంగారు గాజులు వేసుకునేదాన్ని. నా స్నేహితులు వింతగా చూసేవాళ్లు. అయినా, వాటితో నాకున్న అనుబంధం అలాంటిది. అందుకే ఎవరేమనుకున్నా%౅ా% తీసేయాలనే ఆలోచన కూడా నాకు వచ్చేదికాదు. జీవితం ఆడుతూపాడుతూ సాగిపోవాలని అందరూ కోరుకుంటారు. అలా ఉండాలనుకోవడం తప్పుకాదు! జీవితంలో ఫాంటసీలు ఉండాలి కానీ, ఫాంటసీలే జీవితం కావొద్దు. అన్ని పరిస్థితులూ ఒకేలా ఉండవు కదా! ఊహల్లోనే విహరిస్తుంటే.. వాస్తవం ఏంటో ఎప్పటికీ అర్థం కాదు. ఏవైనా సవాళ్లు ఎదురైనప్పుడు సమస్య మూలాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తాను. ఏ కోణంలో దాన్ని పరిష్కరించవచ్చో ఆలోచిస్తాను. నా శక్తియుక్తులన్నీ ఉపయోగించి దాన్ని అధిగమించే ప్రయత్నం చేస్తాను. నేను సినిమాల్లోకి వస్తానంటే నాన్న (శక్తికపూర్) ఎంతో ప్రోత్సహించారు. ఒక యాక్టర్‌గా ఎలా ఉండాలో చెప్పారంతే! అంతేకానీ, సినిమా కథ వినడం, ఓకే చెప్పడం ఇలాంటివి ఎన్నడూ చేయలేదు. నేను సరైన నిర్ణయం తీసుకోగలనని ఆయన నమ్మకం. ఇప్పటి వరకు చేసిన సినిమాలన్నీ నేను ఎ ం ఎ ి క ౕ చేసుకున్నవే!

# కిరాతకులు



సియోల్ నగరంలో యంగ్ అనే శాస్త్రవేత్త ఉంటాడు. అనుకోకుండా అతని కూతురు చనిపోతుంది. తన ప్రయోగాల ద్వారా కూతురిని బతికించుకోవాలని అనుకుంటాడు. ఈ క్రమంలో ఎందరి ప్రాణాలనో బలి తీసుకుంటాడు. విషయం తెలిసిన పోలీసులు యంగ్‌ను అరెస్ట్ చేయడానికి సిద్ధమవుతారు. అదే సమయంలో భారీ భూకంపం రావడంతో సియోల్‌తో పాటు చుట్టుపక్కల నగరాలన్నీ నేలమట్టం అవుతాయి. భూకంపం నుంచి బతికి బయటపడ్డ ప్రజలు బృందాలుగా చిన్నచిన్న టెంట్ విలేజ్‌లు నిర్మించుకుంటారు. ఆ విపత్తులో ప్రాణాలతో బయటపడ్డ యంగ్.. తన కూతురు మృతదేహాన్ని రసాయనాల్లో భద్రపరుస్తాడు. ఓ అపార్ట్‌మెంట్‌ను తన ప్రయోగశాలగా మారుస్తాడు. కొందరు సైనికుల సాయంతో ఆరోగ్యవంతులైన యువతీయువకులను తీసుకొచ్చి ప్రయోగాలు చేస్తుంటాడు. ఇదే క్రమంలో మాయమాటలు చెప్పి ఓ టెంట్ విలేజ్ నుంచి సున అనే యువతిని అపార్ట్‌మెంట్‌కు రప్పిస్తాడు. సునతో వెళ్లిన ఆమె బామ్మను కొందరు దుండగులు చంపుతుండటాన్ని టెంట్ విలేజ్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు చూస్తారు. సున ప్రమాదంలో ఉందని గ్రహిస్తారు. ఆమెను కాపాడటానికి అపార్ట్‌మెంట్‌కు వెళ్తారు. వీరి ప్రయత్నం సఫలమైందా? యంగ్ ప్రయోగాలను వీళ్లు అడ్డుకున్నారా, లేదా? అన్నది మిగిలిన కథ. తెలుగు డబ్బింగ్ వెర్షన్ అందుబాటులో ఉంది.



# సెలబ్రిటీ క్రికెట్ లీగ్ పదో సీజన్

సెలబ్రిటీ క్రికెట్ లీగ్ (సీసీఎల్) పదో సీజన్ ప్రోమోను శనివారం దుబాయ్‌లో ఆవిష్కరించారు. బుర్జ్ ఖలీఫా వేదికగా ఈ కార్యక్రమం జరిగింది. సీసీఎల్‌లో మొత్తం ఎనిమిది జట్లు పోటీ పడబోతున్నాయి. వీటికి కెప్టెన్లుగా తమన్-సుధీర్‌బాబు (తెలుగు), సుదీప్ (కన్నడ), సోహైల్ ఖాన్ (హిందీ), ఆర్య-జీవా (తమిళం), జిషు సేన్‌గుప్తా (బెంగాల్), ఉన్ని ముకుందన్ (మలయాళం), బన్ను ధిల్లాన్, సోనూసూద్ (పంజాబీ) వ్యవహరించనున్నారు. ఫిబ్రవరి 23 నుంచి షార్జాలో ఈ టోర్నీ ప్రారంభం కానుంది. సీసీఎల్ ప్రతీ ఏడాది వృద్ధి చెందుతున్నదని, భారతదేశంలో వివిధ నగరాల్లో 20కిపైగా మ్యాచ్‌లతో సీజన్ 10 వినోదాన్ని పంచుతుందని సీసీఎల్ వ్యవస్థాపకుడు విష్ణువర్ధన్ ఇందూరి తెలిపారు.

# నాగలాపురం నాగమ్మ పౌరుషం



మంచు లక్ష్మి ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం 'ఆదిపర్వం'. అన్విక ఆర్ట్స్, ఎ.వన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్త నిర్మాణంలో తెరకెక్కుతున్నది. ఐదు భాషల్లో వెలువడనున్న ఈ సినిమాకు సంజీవ్ మేగోటి దర్శకత్వం వహిస్తున్నారు. 1974 నుంచి 1992 మధ్య జరిగే నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ పీరియాడిక్ డ్రామాలో మంచు లక్ష్మి 'నాగలాపురం నాగమ్మ'గా కనిపించనున్నది. కథలో భాగంగా మంచు లక్ష్మి ఎంతో రిస్క్‌తో రెండు పోరాట ఘట్టాల్లో పాల్గొన్నారని, ఈ ఫైటింగ్స్ సినిమాకు హైలైట్ అని, గ్రాఫిక్స్ వర్క్ చివరి దశకు చేరుకుందని దర్శకుడు తెలిపారు. ఈ చిత్రంలో ప్రధాన తారాగణం: మంచు లక్ష్మి, శివ కంఠంనేని, ఆదిత్య ఓం, ఎస్తర్ నోరోనా, శ్రీజిత ఘోష్, వెంకట్ కిరణ్, సత్యప్రకాశ్, సుహాసిని తదితరులు, కెమెరా: ఎస్ఎన్.హరీశ్, సంగీతం: మాధవ్ సైబా, సంజీవ్ మేగోటి, బి.సుల్తాన్ వలి, ఓపెన్ బనానా, లుబెక్ లీ మార్విన్, నిర్మాత: ఎంఎస్‌కే, రచన-దర్శకత్వం: సంజీవ్ మేగోటి.

# మార్చిలో వస్తున్నాడు



దేశ రక్షణలో ప్రధాన భూమిక పోషించే త్రివిధ దళాల్లో ఒకటైన వైమానిక దళం శక్తి సామర్థ్యాలను, విధి నిర్వహణంలో వారు ఎదుర్కొంటున్న సవాళ్లను, దేశ రక్షణ విషయంలో రాజీలేని పోరాటాన్ని ఆవిష్కరిస్తూ తెరకెక్కించిన చిత్రం 'ఆపరేషన్ వాలెంటైన్'. వరుణ్‌తేజ్, మానుషి చిల్లర్ జంటగా నటించిన ఈ చిత్రానికి శక్తిప్రతాప్ సింగ్ హడా దర్శకత్వం వహించారు. సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్, రినైసన్స్ సంస్థలు నిర్మించాయి. మార్చి 1న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. తెలుగు, హిందీ భాషల్లో ఈ చిత్రాన్ని రూపొందించారు. టీజర్‌తో పాటు ఫస్ట్ సింగిల్ 'వందేమాతరం'కు మంచి స్పందన లభించిందని, ప్రజల్లో దేశభక్తిని ప్రోదికొల్పే చిత్రమిదని దర్శకుడు పేర్కొన్నారు. ఈ సినిమాలో వరుణ్‌తేజ్ వైమానిక దళాధికారి పాత్రలో నటిస్తుండగా, కథానాయిక మానుషి చిల్లర్ రాడార్ ఆఫీసర్‌గా కనిపించనుంది.

# బ్యాంక్ ఉద్యోగి పాత్రలో



మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి వారసుడిగా కెరీర్ ప్రారంభించిన దుల్కర్ సల్మాన్. పుష్కర కాలంగా తనదైన నటనతో పాన్ ఇండియా స్థాయికి ఎదిగారు. తన తదుపరి చిత్రం 'లక్కీ భాస్కర్' ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్నది. వెంకీ అట్లూరి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయిక. నటుడిగా దుల్కర్ సల్మాన్ 12 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా 'లక్కీ భాస్కర్' నుంచి తాజాగా మేకర్స్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. మగధ బ్యాంక్‌లో క్యాషియర్‌గా పనిచేస్తున్న లుక్‌లో దుల్కర్ కనిపిస్తున్నారు. 80ల కాలం నాటి బొంబాయి (ముంబయి) నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ సినిమాను తెలుగు, మలయాళం, తమిళం, హిందీ భాషల్లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వెంకీ అట్లూరి, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కలయికలో తెరకెక్కుతున్నందున భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుందని మేకర్స్ నమ్ముతున్నారు. ఈ చిత్రానికి కెమెరా: నిమిష్ రవి, సంగీతం: జీవీ ప్రకాశ్ కుమార్, బ్యానర్స్: సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, నిర్మాతలు: సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య, రచన-దర్శకత్వం: వెంకీ అట్లూరి.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038